Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 260 విశాఖపట్నం, 01 ఆగస్టు 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సచివాలయంలో సీఎం తో డిప్యూటీ సీఎం భేటీ



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అటవీశాఖ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత పవన్... చంద్రబాబును కలిశారు. ఇరువురు పలు శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

అంతకుముందు చంద్రబాబు... పరిశ్రమల శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖలో గత ఐదేళ్లుగా జరిగిన వ్యవహారాలపై చర్చించారు.

2014-19 మధ్య టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు 2019 తర్వాత వెనక్కి వెళ్లారని అధికారులు వివరించారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు.

దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించేందుకు వారితో తానే మాట్లాడతానని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూముల లభ్యత, పారిశ్రామిక అనుకూల ప్రాంతాలపైనా ఈ సమీక్షలో చర్చించారు.

**ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు: మంత్రి కొలుసు పార్థసారథి**

ఆరోగ్యశ్రీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారంటూ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేసే పత్రికలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ పథకంపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

బిల్లులు చెల్లించకపోవడంతో గతంలో అనేక ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయని మంత్రి పార్థసారథి వెల్లడించారు. పేదలకు వైద్యం అందకుండా చేసిన అసమర్థ పాలన జగన్ ది అని విమర్శించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు.

(మిగతా 2లో)

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి సంబంధిత అధికారులంతా ప్రత్యేక చొరవ చూపాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పరిహారం చెల్లింపు విషయంలో జాగురూకత వహించాలని, నిర్ణీత కాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం ఉదయం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై డిస్ట్రిక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు గత సమావేశంలో చర్చించి తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఇప్పటి వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ లో 138 కేసులు, కోర్టు ట్రైల్ రన్ లో 699 కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

పలు అంశాలపై స్పందించిన కలెక్టర్ ఆయా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరగబోయే దాడులను, ఇతర చర్యలను ముందుగానే పసిగట్టి నివారించాలని పేర్కొన్నారు. సివిల్ రైట్స్ పై ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా అవగాహన కల్పించాలని, వారు నివాస ముండే చోటుకు అధికారులు వెళ్లి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల పరిష్కారంలో, పరిహారం చెల్లింపులో బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఇటీవల కాలంలో అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యల వల్ల కేసులు తగ్గుముఖం పడుతున్నాయని, ఈ పరిస్థితి మరింత మారాల్సి ఉందని పేర్కొన్నారు. పోలీసు శాఖ పరిధిలో, కోర్టుల

(మిగతా 2లో)

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు రిమాండ్ పొడిగింపు!



ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదురైంది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోమారు పొడిగించింది. ఈ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత మార్చి 16న అరెస్టయ్యారు. అప్పటి నుంచీ ఆమె తీహార్ జైలులోనే ఉంటున్నారు.

(మిగతా 2లో)

## యూపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నేడు బాధ్యతలు స్వీకరణ

**న్యూఢిల్లీ:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కు కొత్త ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 1983 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి ప్రీతిసుదాన్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 316 ఎ ప్రకారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) ఛైర్‌పర్సన్‌గా కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి ప్రీతీ సూదన్ ఆగస్టు 1న బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. వ్యక్తిగత కారణాల రిత్యా కొద్ది రోజుల క్రితం యూపీఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా చేయగా.. ఆయన స్థానంలో ప్రీతి బాధ్యతలు స్వీకరించనున్నారు. యూపీఎస్సీ ఛైర్మన్‌గా ఆమె 65 ఏళ్లు వచ్చే వరకు అంటే ఏప్రిల్ 2025 వరకు ఆమె ఈ పదవీలో కొనసాగనున్నారు.

యూపీఎస్సీ ఛైర్మన్ సోనీ తన పదవీకాలం 2029తో ముగియనుంది. అయితే దాదాపు

(మిగతా 2లో)



## ఎం.ఎస్.ఎఫ్-4 ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ జోన్-4 పరిధిలో గల మున్సిపల్ సూయేజ్ ఫామ్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 4వ జోన్ పరిధిలోని ఎం.ఎస్.ఎఫ్ ను టర్నర్స్ చౌల్ట్రీ, కే.జి.హెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ జోన్-4 లో గల పలు వార్డుల నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా సేకరిస్తూ ఎంఎస్ఎఫ్-4 నకు నిత్యం తరలిస్తున్న వ్యర్థాల ప్రక్రియను పరిశీలించారు. అలా నిత్యం సేకరిస్తున్న వ్యర్థాలను నేల పై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా ఎక్కువగా దుర్వాసన వచ్చే అవకాశము వుందని, అందుకు ప్రత్యేకముగా నాణ్యమైన పరదాను ఏర్పాటు చేసి ఆయా వ్యర్థాలను వెంటనే క్లోజ్డ్ కాంపాక్టరు వాహనలకు అందించే ప్రక్రియను జరపాలని, అంతేకాకుండా ఇకపై సేకరించిన వ్యర్థాలను నేలపై వేయకుండా అధునికరమైన మొబైల్ కాంపాక్టరు వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని మెకానికల్ పర్యవేక్షక ఇంజనీరుకు కమీషనరు ఆదేశించారు. నిత్యం వేరుచేసిన వ్యర్థాలను ప్రతి ఇంటి నుండి, వాణిజ్య సముదాయల నుండి సేకరించి సూయేజ్ ఫామ్ నుండి క్లోజ్డ్ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించే ప్రక్రియ జిపిఎస్ విధానం ద్వారా తప్పకుండా జరపాలని, ఆ సమీపం లో వున్న గార్బేజ్ ఈ వాహనాల చార్జింగు స్టేషన్ ను సందర్శించి ఒక వాహనానికి సంబంధించిన బ్యాటరీ చార్జింగునకు ఎంత సమయం పడుతుందని ఆరా తీసి నిర్ణీత సమయానికే ప్రతి వాహనానికి చార్జింగు బ్యాటరీలను వెంటనే అందించే ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టాలని అదనపు కమీషనరు డా.వి.సన్యాసిరావుకు కమీషనరు ఆదేశించారు.

అనంతరం టర్నర్స్ చౌల్ట్రీ, కేజీహెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లలో వాష్ రూమ్, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ మొదలైన సదుపాయాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి

(మిగతా 2లో)

## ఈనెల 2న నీట్-యూజీ ఏపీ స్టేట్ ర్యాంకులు వెల్లడి

### ఆగస్టు తొలి వారంలో కౌన్సెలింగ్




**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మెడికల్ విద్యార్థుల నీట్ - యూజీ రాష్ట్ర ర్యాంకులను ఆగస్టు 2న వెల్లడించనున్నారు. నీట్ యూజీ 2024 జాతీయ స్థాయి ర్యాంకులను ఇటీవల కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్ఎంసీ నుంచి ర్యాంకుల వివరాలను సేకరించిన తర్వాత.. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ జులై 26న రాష్ట్ర స్థాయి ర్యాంకుల జాబితా ప్రకటించనుంది. దీనికి అనుగుణంగా విద్యార్థులు రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర యూజీ కోర్సుల్లో 2024 - 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఆల్ ఇండియా కౌన్సెలింగ్ ఆగస్ట్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ఇప్పటికే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. అక్టోబర్1 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

ఆగస్టు తొలి వారం నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రకటించింది. ఈ సంస్థ ప్రకటించిన తేదీల్లోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కౌన్సెలింగ్‌ను నిర్వహించాలి. పేపర్ లీకులు, అవకతవకల నేపథ్యంలో ఇటీవల సవరించిన మార్కులు, ర్యాంకుల జాబితాను ఎన్టీఏ విడుదల చేసింది. దీని ప్రకారం ఏపీలో మొత్తం 64,299 మంది విద్యార్థులు నీట్ రాయగా.. వారిలో 43,788 మంది అర్హత సాధించారు. జూన్ 4 తేదీ నాటి ఫలితాలతో పోలిస్తే సవరించిన ర్యాంకుల కారణంగా ఏపీలో దాదాపు 70 మంది విద్యార్థులు అనర్హులుగా మారారు. అటు తెలంగాణలోనూ 15 మంది నీట్ అర్హత కోల్పోయారు. రాష్ట్రం నుంచి నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థుల జాబితా ఎన్టీఏ నుంచి డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీకి రావాల్సి ఉంది. వర్సిటీ ప్రతినిధి ఢిల్లీకి వెళ్లి ఈ సమాచారం తీసుకుని రావల్సి ఉంటుంది. ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ప్రారంభమైన అనంతరం రాష్ట్రస్థాయిలో వైఎస్సార్ ఆరోగ్య వర్సిటీ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందన్న సంగతి తెలిసిందే.

**ముఖ్యమైన తేదీలు ..**

(మిగతా 2లో)

## ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లోకా సమస్త సుఖినోభవంతు అనుక్షణం తపించే పురోహితులకు తగిన గౌరవ మర్యాదలు లభించడం లేదని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఆవేదన వ్యక్తం చేసింది.బుధవారం మధురవాడ శిల్పారామంలో సమాఖ్య అభ్యున్నతి కొరకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,శ్రీ లక్ష్మి గణపతి హోమం అత్యంత నియమనిష్టలతో నిర్వహించారు.అనంతరం వందలాదిగా హాజరైన పురోహితులు,అర్చకులతో పురోహిత బ్రహ్మ యజ్ఞ సభ నిర్వహించి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం, వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులకు ప్రముఖుల సమక్షంలో నియామకపత్రాలు అందచేసి ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా విశేష సేవలందించిన పలువురు పురోహితులను విప్ర సేవక్ పురస్కారాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం భవిష్యత్ కార్యచరణపై ప్రణాళికలు రూపొందించారు. తెన్నేటి విద్యాధరశాస్త్రి సభాధ్యక్షునిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి, అధ్యక్షుడు నారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి దుర్గ బాబు,అధికారప్రతినిధి రవి, కోశాధికారి మణిశంకర్,ప్రచార కార్యదర్శి ఉమామహేశ్వ శర్మ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనీ కుమార్ శర్మ, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు సత్య శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికకు మోగిన నగారా**

వార్త 8లో



(మొదటి పేజీ తరువాయిలు)

## సచివాలయంలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ

**జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష**

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టుకు తాగు, సాగునీరు విడుదలపై చర్చించారు. కృష్ణా బోర్డుకు తెలిపి నీరు విడుదల చేయాలని మంత్రి నిమ్మల అధికారులకు నిర్దేశించారు. తొలుత తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించిన మంత్రి నారాయణ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించారు. భవన నిర్మాణం, లేఅవుట్ల అనుమతుల జారీలో జాప్యం నివారించాలని అధికారులను ఆదేశించారు.

నెల్లూరు కార్పొరేషన్ లోని పెండింగ్ దరఖాస్తులపై రేపు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొననున్నారు. రేపు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా సంబంధిత విభాగాల అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు పరిధిలో ఉన్న కేసులపై దృష్టిసారించాలని, సంబంధిత విభాగాల అధికారులకు సహకారం అందించాలని చెప్పారు. కేసుల విషయంలో కుల ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తప్పు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ.. కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ బాధితుల్లో విశ్వాసం నింపాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, డీసీపీ క్రైం రత్నం, ఇన్ ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీఆర్ మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మళ్లీ నిరాశ.. రిమాండ్ పొడిగింపు!

పలుమార్లు ఆమె పెట్టుకున్న బెయిలు దరఖాస్తులను కోర్టు తిరస్కరించింది. నేటితో ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ముగియనుండడంతో అధికారులు ఆమెను వర్చువల్‌గా కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణ కీలక దశలో ఉందనీ, కాబట్టి కవిత రిమాండ్‌ను పొడిగించాలని ఈడీ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## యూపీఎస్సీ కొత్త ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియామకం.. నేడు బాధ్యతలు స్వీకరణ

ఐదు సంవత్సరాల ముందుగానే ఆయన రాజీనామా చేయడం చర్చణీయాంశంగా మారింది. సోనీ 2017లో కమిషన్‌లో సభ్యుడిగా చేరారు. మే 16, 2023న యూపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి ఉద్యోగాన్ని దక్కించుకున్నారనే వివాదం తెరపైకి వచ్చిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేయడం చర్చణీయాంశంగా మారింది. ట్రైనీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి పూజా ఖేద్కర్ సర్వీస్‌లో చేరేందుకు నకిలీ వైకల్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించిందన్న సంగతి తెలిసిందే. అయితే ఈ వివాదానికి, సోనీ రాజీనామాకు ఎలాంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు 15 రోజుల క్రితమే మనోజ్ సోని తన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూకు సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే మనోజ్ సోని రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించకపోవడంతో ఆలస్యమైంది.

కాగా యూపీఎస్సీ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 315-323 పార్ట్ 24 అధ్యాయం II ప్రకారం ఏర్పడిన ఓ రాజ్యాంగ సంస్థ. ఈ కమిషన్ కేంద్ర ప్రభుత్వం తరఫున పోటీ పరీక్షలను నిర్వహిస్తుంది. ఇది ప్రతి యేట సివిల్ సర్వీసెస్ పరీక్షలను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష ద్వారా IAS, IFS, IPS, సెంట్రల్ సర్వీసెస్ - గ్రూప్ ఎ, గ్రూప్ బిలకు నియామకం కోసం అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. ఈ కమిషన్ ఒక ఛైర్‌పర్సన్ నేతృత్వంలో పనిచేస్తుంది. ఇందులో గరిష్టంగా 10 మంది సభ్యులు ఉంటారు.

## ఎం.ఎస్.ఎఫ్-4 ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

అన్ని పనులను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టేలని పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణరాజుకు కమీషనరు ఆదేశించారు.

ఈ పర్యటనలోజీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రసాద్ రావు, కార్య నిర్వహక ఇంజనీర్లు సంతోషి, దిలీప్, ఏ.ఎం.ఓ.హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 2న నీట్-యూజీ ఏపీ స్టేట్ ర్యాంకులు వెల్లడి

నీట్ మొదటి విడత కౌన్సెలింగ్. ఆగస్టు 14 నుంచి 21 వరకు జరుగుతుంది. ఆగస్టు 16 నుంచి 20 వరకు ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. ఆగస్టు 23న సీట్లు కేటాయిస్తారు. ఆగస్టు 24-29 తేదీల్లో కాలేజీల్లో రిపోర్టు చేయాలి.

నీట్ రెండో విడత కౌన్సెలింగ్ సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు జరుగుతుంది. సెప్టెంబర్ 6 నుంచి 10 వరకు ఆప్షన్ల నమోదు, సెప్టెంబర్13న సీట్ల కేటాయింపు, సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు రిపోర్టింగ్ చేయవల్సి ఉంటుంది.

నీట్ మూడో విడత కౌన్సెలింగ్ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతుంది. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు ఆప్షన్ల నమోదు, అక్టోబర్ 5న ఆప్షన్ల నమోదు, అక్టోబర్ 6 నుంచి 12 వరకు రిపోర్టింగ్ చేయాలి.

స్టే వేకెన్సీ రౌండ్ అక్టోబర్ 16 నుంచి 30 వరకు కొనసాగుతుంది.

# బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బయో టాయిలెట్లను వినియోగాన్ని అధికంగా పెంచాలని, వాటిని ఆవశ్యకతను తెలుపుతూ అందరిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికులు స్వయంగా తిగి క్లీన్ చేసే పద్ధతి కాకుండా ఆధునిక పద్ధతులను అనుసరించాలని, యంత్రాలను వినియోగించి పనులు చేపట్టాలని సూచించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం సఫాయి కర్మచారీ వ్యవస్థపై సమీక్షించే నిమిత్తం వివిధ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్మికుల అవసరాలు, సమస్యలు, జీవనోపాధి తదితర అంశాలపై చర్చించారు.

సంప్రదాయ టాయిలెట్ల స్థానంలో బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఐడీ కార్డులు ఇవ్వాలని, బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెూటళ్లు, ప్రయివేటు ఆసుపత్రులు, కల్యాణ మండపాల్లో పని చేసే కార్మికులకు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావస చర్యలు, జీవనోపాధి ప్రమాణాలు పెంచేలా చర్యలు చేపట్టాలని, స్వయం ఉపాధి పొందేందుకు అన్ని విధాలుగా సహకరించాలని సూచించారు. సమాజంలో బహిరంగ మూత్ర, మల విసర్జన చేయటం సరికాదని వీటిపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మ్యాన్ హెూల్ విధానం కాకుండా, మిషన్ హెూల్ విధానంపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపడతామని, క్లిష్టతరమైన పనుల్లో రోబోలను వినియోగిస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, డీసీపీ క్రైం రత్నం, ఇన్ ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, డీపీవో, డ్వామా పీడీ, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**విజయనగరం:** వచ్చే ఆగస్టు 15వ తేదీన జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వివిధ శాఖల జిల్లా అధికారుల ఆధ్వర్యంలో చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. పిల్లల్లో దేశభక్తి భావన పెంపొందించే కార్యక్రమాలను యీ సందర్భంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా అధికారులతో స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ సమీక్ష నిర్వహించారు. యీ వేడుకల సందర్భంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు ఇవ్వనున్నామని, అయితే ఆయా శాఖల్లో చిత్తశుద్ధితో అత్యుత్తమ సేవలు అందించిన వారి పేర్లను మాత్రమే సిఫారసు చేయాలని స్పష్టంచేశారు. ఈ ఏడాది పరిమిత సంఖ్యలోనే ప్రశంసాపత్రాలు బహూకరించడం జరుగుతుందని, అధికారులు దీనిని దృష్టిలో వుంచుకొని ప్రతి క్యాడర్ నుంచి ఉద్యోగులను సిఫారసు చేయాలన్నారు. ప్రతి ఏటా జరుపుకున్న తరహాలోనే పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు, పథకాల లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. మైదానంలో ప్రదర్శన పూర్తయిన అనంతరం వీలైతే శకటాలను నగరంలో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

నగరంలోని పోలీస్ మైదానంలో ఆగష్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నగరంలోని ప్రజలు యీ ఉత్సవాలకు తరలిరావాలని కోరారు. నగరంలోని ప్రధాన కట్టడాలను, ముఖ్య కూడళ్లను విద్యుద్దీపాలంకరణ చేయాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు.

యీ వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను కలెక్టర్ కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లు పెంచాలి



**విజయనగరం:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్లు, పెట్టుబడులను పెంచేందుకు కృషి చేయాలని ఆ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జ్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ కోరారు. బ్యాంకు మహాజన సభ బుధవారం బ్యాంకు సమావేశమందిరంలో జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు సాధించిన ప్రగతి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యకలాపాలు, తీసుకోవాల్సిన చర్యలను ఇన్‌ఛార్జి సిఇఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు వివరించారు. బ్యాంకు 107వ వార్షిక నివేదికను సభ్యులముందుంచారు. సందేహాలను నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, డిసిసిబి వ్యాపారం మునుపటి ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే, గత ఆర్థిక సంవత్సరంలో 14.3 శాతం వృద్ధి సాధించడం శుభపరిణామమని పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.183865.32 లక్షలు కాగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.210153.21 లక్షలు వ్యాపారం జరిగిందని తెలిపారు. అదే సమయంలో బ్యాంకు స్వంత నిధులు 14.14 శాతం వృద్ధితో, రూ.16412.38లక్షలు నుంచి రూ.18732.46లక్షలకు పెరిగాయని చెప్పారు. బ్యాంకు డిపాజిట్లు రూ.27654.41లక్షలు నుంచి 9.27శాతం వృద్ధితో 30218.44లక్షలకు పెరిగాయని తెలిపారు. బ్యాంకు పెట్టుబడులు 16.36 శాతం, ఆప్కాబ్ వద్దనుంచి రుణాలు కూడా సుమారు 17.5 శాతం పెరిగాయని తెలిపారు. బ్యాంకు 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 729.37 లక్షల నికల లాభాన్ని ఆర్జించగా, 2023-24 సంవత్సరంలో 746.26లక్షల నికర లాభాన్ని ఆర్జించిందని వివరించారు. ఎన్‌పిఏను తగ్గించాల్సిన అవసరం ఉందని, అలాగే డిపాజిట్లను మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. పిఏసిఎస్‌లను కంప్యూటరీకరించాలని, జవాబుదారీతనాన్ని పెంచాలని జెసి సూచించారు.

నాబార్డు డిడిఎం నాగార్జున మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంకు పరపతిని పెంచాలని కోరారు. ముఖ్యంగా డిపాజిట్లను ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు సుమారు రూ.1528 కోట్లు నాబార్డు ద్వారా రీఫైనాన్స్ చేయడం జరుగుతోందన్నారు. పిఏసిఎస్‌లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ఆదాయం పెంచుకొని బలోపేతం కావాలని సూచించారు.

జిల్లా సహకార అధికారి రమేష్ మాట్లాడుతూ, జిల్లాలో 65 ప్రాథమిక సహకార సంఘాలు ఉండగా, వీటిలో కేవలం 10 మాత్రమే లాభాల్లో ఉన్నాయని అన్నారు. మిగిలిన వాటిని కూడా లాభాలబాట పట్టించడానికి తగిన కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. బైద్యనాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు నష్టాలను తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవాలని కోరారు.

మహాజన సభలో పార్వతీపురం మన్యం జిల్లా సహకార అధికారి శ్రీరామ్మూర్తి, డిసిఏఓ శ్రీరామ్మూర్తి, పిఏసిఎస్‌ల పర్సన్ ఇన్‌ఛార్జులు, డిసిసిబి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అచేతనా స్థితిలో ఉన్నందున జిల్లా ఆసుపత్రికి రిఫర్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అచేతనా స్థితిలో ఉన్నందున పాము కాటుకు గురైన వీరభద్రుడును జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కె విజయ పార్వతి తెలిపారు. ఒక దిన పత్రికలో "పాము కాటుతో వ్యక్తి మృతి" శీర్షిక న మంగళవారం ప్రచురితమైన వార్తకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి స్పందిస్తూ వివరణ ఇచ్చారు. వీరభద్రుడు అనే వ్యక్తి స్నానం కోసం సీతానగరం గ్రామ సమీపంలో గల నదికి ఆ రోజు సాయంత్రం 6.30 గంటలకు వెళ్ళగా అక్కడ నాగు పాము కాటు వేసినట్లు తెలిసిందన్నారు. అ వ్యక్తి ఎవ్వరి తోడు లేకుండా సరాసరి అక్కడ నుండి ఇంటికి వెళ్ళగా వారి ఇంటిలో ఎవ్వరు లేనందున అక్కడ నుండి తన కుమార్తె ఇంటికి చేరుకొనే సరికి అతను అచేతన స్థితిలోకి వెళ్లారని తేలిందని పేర్కొన్నారు. అతనిని పరిశీలించిన వారు నాగు పాము కరచినట్లు ధృవ పరచుకొనే సరికి సాయంత్రం 7.25 గంటలు అయిందని, వెంటనే108 అంబులెన్సుకు ఫోన్ చేయగా ఆ వాహనం అందుబాటులో లేక వెంటనే ఇతర వాహనంపై సీతానగరం పి హెచ్ సి కి చేరుకొన్నారని ఆమె అన్నారు. పి హెచ్ సిలో అతనికి AVS (10 Vials) ఇంజెక్షన్, ఆక్సిజన్ ఇచ్చి అతని పరిస్థితి అచేతనా స్థితిలో ఉన్నందున (రక్తపోటు నమోదు కాలేదు, శ్వాస నిమిషానికి 6 సార్లు) జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని ఆమె వివరించారు. అప్పటికే అతనికి కుడి కాలు దగ్గర అనేక గాట్లు, రక్త స్రావం, వాపు కలిగి ఉన్నందున వెంటనే మెరుగైన చికిత్సకు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి వారి స్వంత వాహనంలో పంపడం జరిగిందని, అప్పటికే అతను మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయని ఆమె వివరణ ఇచ్చారు.

పంచాంగం

| | |
|---|---|
| గురువారం 01-08-2024 | |
| క్రోధి నామ సంవత్సరము | |
| దక్షిణాయణం, గ్రీష్మరుతువు | |
| ఆషాఢ మాసం | |
| తిథి | : బ. ద్వాదశి సా. 04.06 |
| నక్షత్రం | : మృగశిర ప. 12.20 |
| వర్జ్యం | : రా. 08.45 ల 10.21 |

# కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 51 కేసులు నమోదు చేశారు.హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 243 కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 507 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,54,195/- లు విధించారు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 6 కేసులు నమోదు చేసి, ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకుని, 6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, 2,880 లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేసిన పోలీసులు.

జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాల ను నియంత్రించాలని,
ఫిర్యాదుదారులకుఅందుబాటులో ఉండి,
వారి సమస్యలనుపరిష్కరించాలనిఆదేశించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ శ ఎం.దీపిక, ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# తెలుగుదేశం కు పట్టుగొమ్మలు యువతే



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్ టి రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కి ఆది నుండి నేటివరకు యువత పట్టుగొమ్మల్ల నిలుస్తున్నారని భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కి చెందిన భీమిలి జోన్ 3 వ డివిజన్ ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్ 36 వ జన్మదిన వేడుకలు బుధవారం గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద జరిగాయి. ఈ సందర్భం గా సంజీవ్ కుమార్ కేక్ కత్తిరింపజేసి మిఠాయి తినిపించి శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భం గా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటి సారి ఎన్నికల్లో 90 శాతం మందికి అవకాశం కల్పించి వారిని చట్ట సభలకు పంపిన ఘనత ఎన్ టి రామారావు దే అని ఆయన అన్నారు. వారిలో అధిక భాగం యువత కావడం గమనార్హం అని ఆయన అన్నారు. భీమిలి లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ తోటి యువకులకు సంజీవ్ కుమార్ ఆదర్శం గా నిలుస్తున్నారని అంటూ ఆయన్ను అభినందించారు. కార్యక్రమం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి నియోజక వర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, కాసరపు నాగరాజు, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, జి పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ను బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి అరకు కాఫీ, సహజ సిద్ధ తేనె తదితర వస్తువులతో కూడిన కిట్ అందజేసిన జి.సి.సి. ఎండీ కల్పనా కుమారి
**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

వి-శాఖ సమాచారమ్
గురువారం 01-08-2024

# ధీమా

ఒక పిరికివాడు ఓ స్మశానం దాటాల్సి వచ్చింది.

ఎవరన్నా వచ్చేవరకు కొంచెంసేపు ఆగి కొంచెం దూరంలో ఎవరో వస్తుంటే అతనితో కలిసి ధైర్యంగా స్మశానం దాటేసాడు..

ఇంతకీ ఆ రెండో వ్యక్తి కూడా వీడికన్నా పిరికివాడట!

కాని కేవలం వాడికి వీడు, వీడికి వాడు తోడు ఉన్నారు అనే ఒకే ఒక్క భరోసా వాళ్ళని స్మశానం దాటేలా చేసింది.

నిజ జీవితంలో కూడా మనిషికి కావాల్సింది అలాంటి భరోసానే..

నేను ఉన్నాను అనే భరోసా ఒక మాట సాయం...

ఏమి కాదు నేను ఉన్నా అనే చిన్న మాట చెప్పి చూడు..మనిషికి ఎంత బలం వస్తుందో...

ఆ బలంతో ఆ మనిషి ఏదైనా చేయగలడు.

ఓ సారి ఒకాయన తన కారులోఓ గ్రామాని

కెళ్తుంటే, కారు దారిలో ఓ బురదగుంటలో దిగబడిపోయింది. సాయంకోసం చుట్టూచూస్తే ఓరైతు కనపడ్డాడు. పరిస్థితిచూసిన రైతు, "ఉండండి, నా ఎద్దుతో కారును బైటికి లాగుదాం" అని దగ్గరలోని తన పొలంనుంచి తన ముసలి ఎద్దును తోలుకొచ్చాడు. దాన్నిచూస్తూనే ఆ పెద్దమనిషి నిరాశతో ఉసూరుమన్నాడు!

రైతు ఎద్దుని కారు ముందు తాడుతో కట్టి, "ఓరేయ్ రాజూ, అంజీ, నందీ! ఎంటిరా ఆలోచిస్తున్నారూ, తిన్నదంతా ఏమైంది, బండిని లాగండిరా" అని ఉత్సాహంగా అదిలించాడు. అంతే! రాజు ఆ కారుని ఒక్క ఊపుతో బైటికి లాగేసింది.

పెద్దాయన ఆశ్చర్యంతో, " సర్, ఉన్నది ఒక ఎద్దేకదా, మీరేంటీ, అన్ని ఎడ్లు ఉన్నట్టు అదిలించారు?"రైతు, "ఈ రాజు బక్కదే కాదండి, గుడ్డిది కూడా! ఐతే, తనుకాక ఇంకా చాలా ఎడ్లున్నాయనే ధైర్యంతో తన బలాన్నంతా పెట్టింది, అంతే! పూర్తి నమ్మకంతో చేస్తే, ఎంత కష్టమైన పనైనా తేలిగ్గా చేయచ్చు!"రైతు తెలివికీ, సమయస్ఫూర్తికీ ఆ నగరవాసి తలమునకలయ్యాడు!

పూర్వం 10 మంది పిల్లల్ని కని కూడా ఎంతో ధైర్యంతో పెంచి పోషించే వారంటే, అంటే అలాంటి ధైర్యమే కారణం..ఉమ్మడి కుటుంబాలలో 'మేము ఉన్నాం' అనే భరోసా కారణం.

కాని ఈ రోజుల్లో ఒక్క పిల్లో పిల్లోడో చాలురా దేవుడా అనుకోవటానికి కారణం మేము ఉన్నాం చూస్కోటానికి అని భరోసా ఇచ్చే మనుషులు, బంధువులు మన చుట్టూ లేక పోవటం...

కష్టంలో ఉన్న మనిషికి నేనున్నా అనే భరోసా ఇవ్వండి అది కుదరక పోతే కనీసం ఒక మాట సాయం చేయండి.

ఎందుకంటే మనిషికి మనిషే భరోసా కాబట్టి.. మనలో ఒకరికి ఒకరు ఐక్యత ముఖ్యం.

# సామాజిక పెన్షన్ల పంపిణీ "నేడే "



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** వాలంటీర్ వ్యవస్థను మించి ఒకటి రెండు రోజులలోనే శత శాతం పెన్షన్లు పంపిణీ చేసే ప్రభుత్వం తెదేపా అని గత నెలలో పెన్షన్లు పంపిణీ చేసి నిరూపించిన ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పెన్షన్లు పంపిణీ చేసేదని, వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదని చేసిన ప్రచారాన్ని తిప్పి కొట్టి ఆ వ్యవస్థ లేకుండానే తెదేపా ప్రభుత్వంలో ఒకటి రెండు రోజుల్లోనే శత శాతం పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దన్నారు. చింతపల్లి మండలం రేపు జరగబోయే ఒకటో తారీకు పెన్షన్స్ లో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తో కలిసి గత నెలలో జరిగినటువంటి పెన్షన్లు యధావిధిగా సక్రమంగా ఒక రోజులో పూర్తి చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్ర రావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్ ఎస్ కే కాసిం వల్లి, అర్జున్, సోమేశ్, జనసేన మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వేడుకగా సుత్తమ్మ తల్లి ఆషాఢ సారె ఊరేగింపు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం చిప్పాడ లో కొలువై ఉన్న14 గ్రామాల ప్రజల ఇలవేల్పు సుత్తమ్మ తల్లికి ఆయా గ్రామాల ప్రజలచే ఆషాఢ ఏకాదశి సారె ఊరేగింపు బుధవారం జరిగింది. సుత్తమ్మ తల్లి భవానీ పీఠం ఆధ్వర్యంలో తెల్లవారుఝామున అమ్మవారికి పంచామృత అభిషేకములు, ఉదయం 4గంటలకు అర్చకులుఅమ్మవారిని నారింజ పండ్లతో సర్వాంగ సుందరం గా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ఏక, పంచ, నవ, నక్షత్ర, కుంభహారతులతో మహా నీరాజనం సమర్పించారు. ఉదయం 9 గంటలకు చిప్పాడ రామాలయం నుండిబాజా భజంత్రీలు, బాణసంచా కాల్పుల నడుమ ప్రారంభమైన ఆషాఢ సారె సంబరం అమ్మవారి గుడి మీదగా చిట్టినగర్, ఆశిపాలెం, కొనసవాని పాలెం నమ్మివాని పాలెం, కంచేరుపాలెం, పాతపాలెం, జీరు పాలెం, నగిరెడ్లపాలెం, సిటీ నగర్, మూలకుద్దు, పండవాని పాలెం మీదగా తిరిగి అమ్మవారి గుడి కి చేరుకొంది. ఊరేగింపులో వందలాది మంది మహిళలలు వివిధ రకాల తీపి పదార్థాలు, పండ్లు, పసుపు కుంకుమలు, పూలు వంటి వస్తువులను పళ్లేల్లో ఉంచి ఊరేగింపు లో పాల్గొన్నారు.ఆలయం లోఅ-ర్చకులు,గురు భవానీ అమ్మవారికి సారె సమర్పణ చేసి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భం గా వివిధ ప్రాంతాలనుండి అమ్మవారి దర్శనం కు వచ్చిన భక్తులచే ఆలయం కిటకిటలాడింది.

# సౌరవిద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి



**విజయనగరం:** పర్యావరణ పరిరక్షణకోసం సౌరవిద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సి వుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. సౌరవిద్యుత్‌ను వినియోగించే వారికి కేంద్ర ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆయా కుటుంబాలు విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవడం ద్వారా ఆర్ధికంగా ప్రయోజనం పొందవచ్చని, దీనితోపాటు పర్యావరణాన్ని కూడా పరిరక్షించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇళ్లలో సౌరవిద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రారంభించిందన్నారు. యీ పథకం కింద గృహాల్లో సౌరవిద్యుత్ ఫలకాలు ఏర్పాటుచేసుకొనే వారికి గరిష్టంగామూడు కిలోవాట్ల సామర్ధ్యం వరకు రాయితీలు కల్పిస్తోందన్నారు. జిల్లాలో తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న యీ పథకం పోస్టర్లను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించి జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్‌తో కలసి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. యీ సందర్భంగా మాట్లాడుతూ ఒక కిలోవాట్ సామర్ధ్యం గల యూనిట్‌పై రూ.30 వేల వరకు రాయితీని పొందవచ్చని తెలిపారు.

యీ పథకం కింద ఇళ్లలో సౌరవిద్యుత్ యూనిట్లు ఏర్పాటుచేసుకొనే ఆసక్తి గలవారు పి.ఎం.సూర్యఘర్ యాప్ ద్వారా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ లక్ష్మణరావు చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం రూ.1000 రుసుము చెల్లించాల్సి వుంటుందన్నారు. యూనిట్ల ఏర్పాటుకు జాతీయ బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీపై రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సౌరవిద్యుత్ ఏర్పాటు చేసుకున్న తర్వాత వారి ఇళ్లకు నెట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు వినియోగించగా మిగిలిన సౌరవిద్యుత్‌ను తమ సంస్థ యూనిట్ రూ.3.60 వంతున కొనుగోలు చేస్తుందన్నారు. యూనిట్లు ఏర్పాటు చేసిన తర్వాతే వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ మొత్తం జమచేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, విద్యుత్ పంపిణీ సంస్థ ఇ.ఇ.లు ధర్మ రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

తూర్పు ప్రాంత విద్యుత్ బిల్లులు కట్టే వినియోగదారుల కోసం సమాచారాన్ని తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను కూడా జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

# ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతి పాఠశాల నుంచి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు.

బుధవారం కాకినాడ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్స్పైర్ నామినేషన్స్ సంబంధించిన గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా నామినేషన్స్ పంపించాలని తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 15 న ముగుస్తుందని తెలియజేశారు. ఈ సంవత్సరం 2024 కి సంబంధించి కొత్త జిల్లాల ప్రాతిపదికన నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్ల చొప్పున ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి వరకు గరిష్ట పై తరగతి వరకు ఎన్ని తరగతులు ఉంటే అన్ని నామినేషన్స్ సమర్పించాలని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినిల్ మాట్లడుతు ఇన్స్పైర్ మనక్ యాప్ ద్వారా నామినేషన్స్ చాలా సులభంగా సమర్పించవచ్చని పిలుపునిచ్చారు.

మన జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో నామినేషన్ నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ సమర్పించదలచిన వారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణ కనీసం వంద పదాలు కలిగి ఉండాలని, విద్యార్థి ఫోటో ప్రాజెక్ట్ ఫ్లో చార్ట్ వీలైతే వీడియో ఉండాలి. సరైన ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడి కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి యొక్క బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయబడిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉండేలా చూసుకోవాలి అన్ని వివరాలను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలి లేనిచో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవ్వదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు నాగేశ్వరరావు,

జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి, యు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని వైద్యానికి "ఫాబ్" ఆర్థిక సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** హృదయ సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న ఓ విద్యార్థినికి స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ అఫ్ భీమిలి(ఫాబ్) బుధవారం ఆర్థిక సహాయం అందించింది. స్థానిక తోటవీధికి చెందిన రాకోతు నిత్య శ్రీ (డిగ్రీ విద్యార్థిని) గత కొన్నాళ్లుగా హృదయ సంబంధమైన వ్యాధితో బాధ పడుతున్నదని తెలుసుకొన్న ఫాబ్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయిలను ఆర్థిక సహాయం చేసారు.పడుతోందని తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) వారు పదివేల రూపాయల ధనసహాయం అందించారు. ఈ సందర్భం గా విద్యార్థిని తల్లి మాట్లాడుతూ గత కొంత కాలంగా వ్యాధితో ఇబ్బంది పడుతున్నతమ కుమార్తె నిత్యశ్రీకి విశాఖలో వైద్యచికిత్స నిమిత్తం విశాఖ లో చూపిస్తే ఆమెకు హైదరాబాద్ లో లేజర్ చికిత్స చేయాల్సివుందని దానికి సుమారు రెండు లక్షల దాకా ఖర్చు అవుతుందని ఆమె తెలియజేశారు. విషయం తెలుసుకొని "ఫాబ్ " సభ్యులు స్పందించి పదివేల రూపాయలు అందజేయడంతో ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ, దాతలు తమను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో ఫాబ్ సభ్యులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, కట్టమూరి రమణారావు మారోజు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా ఆగస్టు నెలలో అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు ఆగస్టు 1న సొమ్ము ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,77,594 మందికి రూ.116.77 కోట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గత జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్టీఆర్ భరోసా పేరుతో 17 రకాల పింఛన్ల పంపిణీ చెపట్టగా జిల్లాలో 99.06 శాతం పంపిణీని సకాలంలో పూర్తి చేసామన్నారు. గత జూలై నెల మాదిరిగానే ఆగస్టు ఒకటవ తేదీన గురువారం ఉదయం 7 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛన్ దారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు కిందిస్థాయి సిబ్బందికి స్పష్టమైన సూచనలు తెలియజేసామన్నారు.

**జిల్లాలో మండలాల వారీగా ఎంతమంది పెన్షన్ దారులు ఉన్నారు, ఎంత సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందో వివరాలు.:-** గండేపల్లి మండలం 8522 పెన్షన్ లకు గాను 3.63 కోట్లు, గొల్లప్రోలు మండలం 7814 పెన్షన్ లకు గాను 3.31 కోట్లు, గొల్లప్రోలు అర్బన్ 2943 పెన్షన్ లకు గాను 1.24 కోట్లు, జగ్గంపేట మండలం 12208 పెన్షన్ లకు గాను 5. 23 కోట్లు, కాజులూరు మండలం 10137 పెన్షన్ లకు గాను 4.19 కోట్లు, కాకినాడ రూరల్ 18294 పెన్షన్లకు గాను 7.65 కోట్లు, కాకినాడ అర్బన్ 30304 పెన్షన్లకు గాను 12.82 కోట్లు, కరప మండలం 11526 పెన్షన్లకు గాను 4.82 కోట్లు, కిర్లంపూడి మండలం 11340 పెన్షన్లకు గాను 4.83 కోట్లు, కోటనందూరు 7879 పెన్షన్లకు గాను 3.33 కోట్లు, కొత్తపల్లి 12 730 పెన్షన్లకు గాను 5.23 కోట్లు, పెదపూడి మండలం 10 574 పెన్షన్లకు గాను 4.31 కోట్లు, పెద్దాపురం 11800 పెన్షన్లకు గాను 4.93 కోట్లు, పెద్దాపురం అర్బన్ 6143 పెన్షన్లకు గాను 2.59 కోట్లు, పిఠాపురం 11259 పెన్షన్లకు గాను 4.67 కోట్లు, పిఠాపురం అర్బన్ 5767 పెన్షన్ల గాను 2.43 కోట్లు , ప్రత్తిపాడు 11 786 పెన్షన్లకు గాను 4.98 కోట్లు, రౌతులపూడి 8083 పెన్షన్ల గాను 3.43 కోట్లు, సామర్లకోట మండలం 11792 పెన్షన్లు గాను 4.91 కోట్లు, సామర్లకోట అర్బన్ 6431 పెన్షన్లకు గాను 2.73 కోట్లు, శంఖవరం 7698 పెన్షన్లకు గాను 3.23 కోట్లు, తాళ్ళరేవు 11582 పెన్షన్లకు గాను 4.84 కోట్లు , తొండంగి మండలం 12638 పెన్షన్లకు గాను 5.34 కోట్లు , తుని మండలం 12345 పెన్షన్లకు గాను 5.27 కోట్లు , తుని అర్బన్ 5455 పెన్షన్లకు గాను 2.34 కోట్లు , ఏలేశ్వరం మండలం 6774 పెన్షన్లు గాను 2.88 కోట్లు ఏలేశ్వరం అర్బన్ 3770 పెన్షన్లకు గాను 1.60 కోట్లు, జిల్లా మొత్తం మీద 27 7594 పెన్షన్లకు గాను 116.77 కోట్లు ఆగస్టు 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అట్టి ప్రకటనలో వివరించారు. పెన్షన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ తొలిరోజే నూరు శాతం పంపిణీ చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# హెల్త్ ఎరీనాలో మరమ్మతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వీఎంఆర్‌డీఏ హెల్త్ ఎరేనాను సందర్శించి పాడైన విషయ సూచికలను, సిమెంట్ బెంచీలు మరియు విద్యుద్దీపాలను మార్చడం, సందర్శకులకు తగిన త్రాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించడం, వృక్ష వ్యర్థాలను సాధ్యమైనంత త్వరగా తరలించడం, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేశారు. తదుపరి కైలాసగిరి, సిరిపురంలోని బాలల ప్రాంగణం, వైశాఖి జల ఉద్యానవనం అదేవిధంగా సీతమ్మధార, ఎంవీపీలలో సంస్థకు చెందిన దుకాణ సముదాయాలను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి దుకాణదారులను నుంచి బకాయిలను సకాలంలో వసూలు అయ్యేవిధంగా, ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయాల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కార్యదర్శి కీర్తి, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, సీఈ భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శార్వాణి, కార్యనిర్వహక ఇంజినీర్లు రాజు, రామరాజు, ఉప కార్యనిర్వహక ఇంజినీర్ మురళీ కృష్ణ, సహాయక ఇంజినీర్ హసీనా బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

## సెయింట్ జోసఫ్ లో ఫ్రెంచ్ డే వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సెయింట్ జోసఫ్ మహిళా కళాశాల లో ద్వితీయ భాషా విభాగ అధ్వర్యంలో ఫ్రెంచ్ డే వేడుకలు నిర్వహించామని ప్రిన్సి పాల్ డా సిస్టర్ షైజీ తెలిపారు. ఫ్రెంచ్ ఆచార్య సిస్టర్ మేరీ ఆంజెల్ నేతృత్వంలో ఏర్పాటైన ఫ్రెంచ్ డే వేడుకలకి అరుణాచల్ ప్రదేశ్ నుండి సిస్టర్ డామ్నిక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఫ్రెంచ్ భాష ఔన్నత్యం గురించి ప్రసంగించారు. ద్వితీయ భాషవిభాగాధ్యక్షులు డా.పి.కె. జయలక్ష్మి తమ కళాశాలలో 65సంవత్సరంలుగా ఫ్రెంచ్ బోధిస్తున్నట్లు, ఎందరో విద్యార్థినులు విదేశాల్లో స్థిరపడినట్లు వెస్ట్ ఆఫ్రికా నుంచి విచ్చేసిన ఫ్రెంచ్ భాషీయురాలు సిస్టర్ మేరీ ఆంజెల్ విద్యా ర్థినులకు చాలా బాగా ఫ్రెంచ్ లో మాట్లాడేలా తర్ఫీదునివ్వడం ఆనందంగా ఉందన్నారు . విద్యార్థినులు ఫ్రెంచ్ నాటికలు, గీతాలు, నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో వందకు పైగా విద్యార్థినులు, ద్వితీయ భాష ల అచార్యులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్లను మసీద్ కమిటీకి స్వాధీనం చేయాలని వెలగపూడిని కోరిన మసీద్ సభ్యులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** మస్జిద్ ఈ ముస్తఫా ఆరిలోవ అధ్యక్షులు సాహెబ్ షేక్ యాసిన్ సాహెబ్ బాబా ఆధ్వర్యంలో పెద్దలు మరియు సంఘ సభ్యులు బుధవారం మన తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుని కలిసి అరిలోవ ముస్తఫా కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి కమ్యూనిటీ హాళ్ల మస్జిద్ కమిటీకి స్వాధీనం చేయాలని కోరారు.

ఈ ప్రాంతంలో సుమారు ఐదు మసీదుల్లో 1500 కుటుంబాలు ఉన్నాయని ముస్లింల కొరకు ఆ కమిటీ హాల్లో ముస్లిం మహిళల కొరకు టైలరింగ్ మరియు ఇతర స్వయం ఉపాధి పథకాలకు సంబంధించినటువంటి ట్రైనింగ్ సెంటర్లు అవి మసీద్ ద్వారా నిర్వహిస్తామని కావున అలాగే ఈ ప్రాంతంలో ముస్లిం సమస్యలన్నిటిని ఎమ్మెల్యేకి వివరించి ఎమ్మెల్యే నేను వెంటనే మీకున్నటువంటి సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మసీదు ఈ ముస్తఫా అధ్యక్షులు షేక్ యాసిన్ సాహెబ్ బాబా తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు షేక్ కలిసా ఇతర సభ్యులు,11వ వార్డు అధ్యక్షులు రాజారావు వార్డు ఇంచార్జ్ రాగతి అచుత్తరావు , అధ్యక్షులు గాడి సత్యం ఇతర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సమస్య విన్నారు... పరిష్కారానికి భరోసా ఇచ్చారు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర నిర్వహించిన ప్రజా దర్బార్ కు మంచి స్పందన కనిపించింది ప్రాంతాలకు చెందిన మహిళలు ,నిరుద్యోగ, యువత, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వినతలు సమర్పించారు ప్రతి ఒక్కరి సమస్య క్షుణ్ణంగా ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కొన్ని సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలు విన్నవించుకొని అవకాశం దొరకడం పై ప్రజలు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.

## మెడి కవర్ ఆస్పత్రిలో ప్రమాదంతో నష్టం లేదు

### ఆస్పత్రి ఇంచార్జి ధీరజ్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మెడికవర్ ఆసుపత్రిలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో రోగులకు గాని ఆసుపత్రి సిబ్బందికి గాని ఎటువంటి ప్రమాదం జరగలేదని ఆస్పత్రి ఇంచార్జ్ ధీరజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం వి పీ కాలనీ లో గల మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సోమవారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో విద్యుత్ సంబంధించిన యుపిఎస్ బ్యాటరీ లో నుంచి పొగ రావడంతో ఆసుపత్రి వర్గాలు గుర్తించి జిల్లా అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో పది నిమిషాలు వ్యవధిలో ఆసుపత్రులకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఎన్ ఆర్ డి ఎఫ్ సిబ్బందితోపాటు ఆసుపత్రి వర్గాల ఫైర్ సిబ్బంది కూడా పాల్గొని మంటలను వ్యాపించుకుంటా తగు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రమాదంలో ఆసుపత్రిలో ఉన్న రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఆస్పత్రిలోని రోగులతో పాటు వారి బంధువులు ఆసుపత్రి సిబ్బంది పోలీసుల సహకారం మరువ లేదన్నారు. ఈ ప్రమాదంపై మానవీయ కోణంలో జరిగిందా లేదా విద్యుత్ సమస్యల వల్ల ఏర్పడిందాన్నే అనే కోణంలో దర్యాప్తుకు కోరామన్నారు. ఈ ప్రమాదంపై ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఆసుపత్రి వర్గాలు ఊపిరి పీల్చుకున్నారన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి వైద్యులు పద్మజ తెలియజేశారు.

## మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ అధ్వర్యంలో ఈనెల 2 న మెగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ మేనేజర్ వరద రవి కుమార్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తన కార్యాలయంలో క్యాంపస్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆరోవాన ఇంజనీరింగ్ & సర్వే సర్వీసు ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ద్వారా నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ అర్హులైన నిరుద్యోగ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ డ్రైవ్ ద్వారా దాదాపు 100 మందికి (ఫ్రెషర్స్/అనుభవజ్ఞులు) ఉపాధి అవకాశాలు లభిస్తాయని అయన పేర్కొన్నారు. అనంతరం సొల్యూషన్స్ హెచ్ఆర్ మేనేజర్ బి.రమ్య మాట్లాడుతూ "2023 - 2024 విద్యా సంవత్సరం నుంచి డిప్లొమా/బి.టెక్ (మెకానికల్ /సివిల్) విద్యార్థులు 60% మరియు ఆటోకాడ్‌లో మంచి నైపుణ్యం ఉన్నవారు డ్రైవ్‌కు అర్హులన్నారు. ArcGIS, ArcMap, ArcCatalog మరియు మ్యాపింగ్‌లలో అనుభవం ఉన్న విద్యార్థులకు అదనపు ప్రయోజనం ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆగస్ట్ 2 ద్వారకానగర్‌లోని వారి క్యాంపస్‌కి నేరుగా లేదా రెజ్యూమ్‌లను hr@millenniumsoftsol.com కు పంపవచ్చని ఆమె తెలిపారు. ఈ డ్రైవ్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, గరిష్టంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే 2 వారాల్లో మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మెగా ఐటి కంపెనీలతో క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి వెబ్‌సైట్ www.millenniumsoft-sol.com ని సందర్శించవచ్చు లేదా 92487 53098లో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో కె.దివ్య, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఇతరుల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతినెల 1 వ తారిఖున నారాయణ సేవ చేస్తున్న సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు



విద్యార్థుల కుటుంబ సభ్యులందరు ప్రతీరోజు వారు వంటచేయబోయే బియ్యంలో పిడికెడు బియ్యం ప్రక్కనపెట్టి, నారాయణ సేవకు ఉపయోగకించుటకు స్వామివారి సమక్షంలో బియ్యాన్ని భద్రము చేస్తున్న చిత్రం.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు తన అవతార దివ్య సందేశాలలో ఎల్లప్పుడూ ముఖ్యంగా అందరిని సేవించు-అందరిని ప్రేమించు అని చెబుతూ, ప్రతీవారు వారి వారి రోజువారీ ఖర్చులు తగ్గించుకొని తద్వారా పొదుపు చేసిన మొత్తంతో, సమాజానికి సేవలు చేయమని సందేశాన్ని ఇచ్చేరు, తదనుగుణంగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణా పురము విద్యార్థి విద్యార్థులు, గత 9 సం!!ల నుండి, వాళ్ళ వాళ్ళ పాకెట్ మనీలో కొంత మిగిల్చికొంటూ, తద్వారా మిగిలిన మొత్తంతో ప్రతీనెల 1వ తారీఖున నారాయణసేవ చేస్తున్నారు.

## ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహణ



ఆగస్టు 16వ తేదీ నుంచి స్వాతంత్ర సమరయోధుడు రైతు బాంధవుడు బీసీల ముద్దుబిడ్డ సర్దార్ గౌతు లచ్చన్న 115 జయంతి వేడుకలు భారత గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు విజయవాడలోని పడమటలో ఉన్న అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అధ్యక్షతన అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రయాణం శివనాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో అనేక పోరాటాలు నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుడు రైతులు కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రైతు నాయకుడు బహుజనుల కోసం అనేక ఉద్యమాలను నడిపిన బీసీల బంధు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రను వేసిన సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని ఆగస్టు 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు నెలరోజుల పాటు వివిధ ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు అదేవిధంగా ఇటీవల శాసనసభకు ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలు అదేవిధంగా గౌడ శెట్టిబలిజ ఈడిగ యాత శ్రీశయన కులాలకు చెందిన ఎమ్మెల్యేలకు కొత్తగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ మంత్రివర్యులు అనగానే సత్య ప్రసాద్ గారికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి సన్మానం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయ గౌడ్ కృష్ణ గౌడ్ గుత్తుల మధు కేకుల వెంకటేష్ రంగనాథ్ గౌడ్, బొమ్మ సాని నాగేశ్వరరావు గౌడ్ బడుగు శ్రీనివాస్ గౌడ్ రమణ సాయి గౌడ్ ఆశా ప్రియ గౌడ్ దాసరి లవ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విశాఖ ఉమ్మడి జిల్లాలలో బీసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గత ఐదు సంవత్సరాలలో మూలన పడిపోయిన బీసీ కార్పొరేషన్ రుణాలను రాష్ట్రం లో అత్యధికంగా ఉన్న 139 బీసీ కులాలకు ప్రభుత్వం పునరాలోచన చేసి కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమణబాబు ఒక ప్రకటనలో కోరారు. విశాఖ అనకాపల్లి ఉమ్మడి జిల్లాలు లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే ఇటీవల జరిగిన 2024 సంవత్సర ఎన్నికల సమయంలో బీసీలకు 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ మంజూరు చేస్తానని ఎన్నికల ప్రచారం లో ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులైన బీసీలు అందరికీ పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను పూరించి యువతి యువకులకు ఉద్యోగాలను కల్పించవలసిందిగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కోరుతుందన్నారు. అత్యధిక శాతం మానవ వనరుల పారిశ్రామిక వనరులు కలిగిన విశాఖ మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాలలో పారిశ్రామిక సంస్థలలో యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ ఇస్తూ అత్యధిక శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని హృదయపూర్వకంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి లోకేష్ ని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమణబాబు కోరుచున్నామన్నారు.

## ఇంటివద్ద నే పించన్ల పంపిణీ కి సర్వం సిద్ధం



**విజయనగరం:** గష్టు నెలలో ఎన్.టి.ఆర్ భరోసా పించన్ల పంపిణీ లబ్దిదారులకు ఇంటివద్దనే చెల్లించడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది. క్లస్టర్ వారీగా సచివాలయ సిబ్బంది, గ్రామ స్థాయి సిబ్బంది తో పించన్ దారులను మాపింగ్ చేయడం జరిగింది. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఉదయం 5 గంటల నుండే పంపిణీ చేయుటకు యంత్రాంగం సన్నద్ధంగా ఉంది . నగదును 31 వ తేదీనే డ్రా చేసుకొని సంబంధిత సిబ్బంది వద్ద ఉంచడం జరిగింది. గ్రామాల్లో లేని వారికి ముందుగానే టామ్ టామ్ ద్వారా 1వ తేదీన గ్రామం లో తప్పక ఉండాలని సచివాలయ సిబ్బంది ద్వారా తెలియజేసారు. పించన్ పంపిణీ కి అవసరమగు మొబైల్, స్కానర్ ఐరిష్, పెన్షన్ రసీదులు సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే గ్రామ స్థాయి, సచివాలయ స్థాయి ఉద్యోగులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.

మండల ప్రత్యేకాధికారులు , ఎం.పి.డి.ఓ లు వారి మండల లో పర్యటించి శత శాతం పించన్ల పంపిణీ తొలి రోజే జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. డి.ఆర్.డి.ఎ కాల్ సెంటర్ నుండి ఉదయం 5 గంటల నుండే పర్యవేక్షించుటకు ఏర్పాట్లు గావించారు.

జిల్లాలో 2,80,352 మంది వృద్ధాప్య, వితంతు, చేనేత, కళాకారులు వికలాంగ తదితర పింఛన్ దారులకు 116.67 కోట్ల పంపిణీ చేయుటకు అవసరమగు నగదును బ్యాంకుల నుండి డ్రా చేయడం జరిగింది. ఈ పంపిణీ లో సచివాలయ, గ్రామ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు 5,295 మంది భాగస్వామ్యం కానున్నారు.

**తొలిరోజే శత శాతం పంపిణీ చేస్తాం:** గత నెల పించన్ల పంపిణీ లో మొదటి రోజున 97.02 శాతం పంపిణీ చేసి రాష్ట్రం లోనే జిల్లా ప్రథమ స్థానం లో నిలిచింది. ఆగష్టు నెల శత శాతం పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఉదయం 5 గంటల నుండే పంపిణీ జరుగుతుంది. బయట ప్రాంతాల్లో ఉంటున్న పించన్ దార్లు సాయంత్రం లోగా వారి గ్రామాలకు విచ్చేసి పించన్ అందుకువాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పించన్ పంపిణీ తీరును డి.ఆర్.డి.ఎ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నుండి పర్యవేక్షించడం జరుగుతుంది.

## సమత కళాశాలలో మెగా జాబ్ మేళా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం సమత కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఇందులో పలు కంపనిలు కాన్‌సెంట్రిక్స్, యోకోహామా, ముత్తూట్ ఫైనాన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, అపోలో ఫార్మసీ, శ్రీ రామ్ చిట్స్ అండ్ ఇన్సూరెన్స్, పేటీఎమ్, వరుణ్ మోటార్స్, డి-మార్ట్ మరియు డబ్ల్యుఎన్ఎస్ హెచ్.ఆర్ రెక్రుట్మెంట్ టీమ్ లు కళాశాలకు వచ్చి జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో విద్యార్హతలు 10వ తరగతి నుండి పి.జి వరకు మరియు ఐ.టి.ఐ, డిప్లమ చేసిన విద్యార్థులు ఈ మేళాలో పాలుగున్నారు. ఇందులో సుమారుగా 200మంది ఈ మేళాలో పాలుగున్నారు. ఇందులో కళాశాల డీన్. డా. విజయ రవింద్ర గారు మరియు కళాశాల ఇన్చార్జి/ప్రిన్సిపల్ డా.జి. శ్రీనివాస్ గారు టి.పి.ఓ కళ్యాణ్ భరత్ మరియు జి. రామకృష్ణ ఫిజికల్ డైరెక్టర్ ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఆకతాయికి దేహశుద్ధి చేసిన విద్యార్థిని, కుటుంబ సభ్యులు

మచిలీపట్నంలో విద్యార్థినిని వేధిస్తున్న ఆకతాయికి దేహశుద్ధి జరిగింది. ముగ్గురు కుర్రాళ్లు తనను వేధిస్తున్న విషయాన్ని విద్యార్థిని తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. దాంతో గత మూడ్రోజులుగా ఆమె కుటుంబ సభ్యులు ఆకతాయిల కోసం వెదుకుతున్నారు.

ముగ్గురిలో ఒకడు నిన్న కనివించడంతో... విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు అతడికి దేహశుద్ధి చేశారు.బాగా దెబ్బలు తిన్న తర్వాత ఆ పోకిరీ... "సారీ అక్కా" అని చెప్పాడు. అయితే ఆ విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు... "నడువు పోలీస్ స్టేషన్ కి" అంటూ అతడిని పోలీసులకు అప్పగించారు.

# కాలుష్య సమస్యపై పోర్టు ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం ఏర్పడిన తరువాత నియోజకవర్గ సమస్యలపై మొట్ట మొదటి సారిగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవర్ ఆధ్వర్యంలో పోర్టు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో తిష్ట వేసి ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే పోర్టు అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇక ఇప్పటికే దక్షిణ నియోజకవర్గంలో పోర్టు కాలుష్యంపై ఇటీవలెనే దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్ గళం విప్పారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రివర్యులు , పర్యావణ శాఖా మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కూడా స్పందించి తాను కూడా నియోజకవర్గంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో ప్రకటనతో పోర్టు అధికారుల్లో సైతం చలనం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఓ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని పోర్టు బోర్డు రూంలో నిర్వహించారు..

ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ముఖ్యంగా ఒన్ టౌన్ ప్రాంతంలోని పలు సమస్యలను గౌరవ శాసన సభ్యులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎస్ ఆర్ కాలువ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొందని వెంటనే ఆ పరిసరాలను క్లీన్ చేయించాలని ఆయన పోర్టు అధికారులను కోరారు. అంతే కాకుండా కాలువ చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అపరిశుభ్ర వాతావరణంతో దోమలు వ్యాపిస్తున్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారని ఎమ్మెల్యే సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. అంతే కాకుండా పోర్టు కాలుష్యం వల్ల తన నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యం బారిన పడుతన్నారని అందువల్ల వెంటనే అక్కడి ప్రజలకు ఆరోగ్య సదుపాయాలను అందించేలా హెల్త్ క్యాంపులను నిర్వహించాలని సూచించారు.

భారీ వాహనాల రాకపోకల వల్ల ఒన్ టౌన్ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంకటేశ్వర స్వామీ ఆలయానికి వెళ్లేందుకు పెద్ద వయసు వారు ఇబ్బందులు పడుతున్నందున ఒక లిఫ్ట్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. దీంతో పాటుగా ఒన్ టౌన్ ప్రాంతంలో ఉన్న నిరుద్యోక యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దీంతో పాటుగా యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలని కోరారు. ఒన్ టౌన్ ప్రాంత ప్రజలకు కమ్యూనిటి హాల్ ను నిర్మించి ఇస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని, మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని, స్థాని కులకు ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే వంశీ కృష్ణ సూచించారు.

ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు వేణుగోపాల్, శ్రీరామ చంద్ర మూర్తి మరియు పలువురు పిపిపి ఆపరేటర్లు, GVMC se, ee, జోనల్ కమిషనర్ లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి కూడా ఎమ్మెల్యే వంశీ కృష్ణ పలు సూచనలు చేశారు.

## స్థాయి సంఘం నామినేషన్లు అన్నీ సక్రమమే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. బుధవారం స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన అభ్యర్థుల నామినేషన్లను అన్నిటినీ పరిశీలించగా అన్ని సక్రమముగా ఉన్నాయని, స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ అర్హత పొందాయని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు7 వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని కమీషనరు పేర్కొన్నారు.

## పురోహిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పెద్దింటి

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పెద్దింటి సూర్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విశాఖపట్నం శిల్పారామం లో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.

# అట్టహాసంగా తెదేపా నేత డాక్టర్ నారాయణరావు జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ కేకే వి ఎ నారాయణరావు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహ మందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వర రావు మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బుద్ధ నాగజగదీశ్వరావు మాట్లాడుతూ డాక్టర్ కె కె వి ఎ నారాయణరావు సేవాభావం కలిగిన వ్యక్తి, పేదల డాక్టర్ గా పేరుపొందారని పౌర్ణమి సేవా సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యర్థి విద్యార్థులకు స్కాలర్ స్కిఫ్ లు ఉచిత పుస్తకాలు అందించి ఉన్నత విద్యకు బాట వేశారని తెలుగుదేశం పార్టీకి పట్టణ శాఖ అధ్యక్షులుగా ఎంతో సేవలు అందిస్తున్నారని వారికి భవిష్యత్తులో ఉన్నత స్దాయికి ఎదగాలని అన్నారు. పీలా గోవిందసత్యనారాయణ మాట్లాడుచూ డాక్టర్ నారాయణరావు ఆయురారోగ్యాలతో ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా భారీ గజమాలతో సత్కరించి దత్తాత్రేయ స్వామి వారి విగ్రహాన్ని బుద్ధ నాగజగదీశ్వరరావు డాక్టర్ నారాయణరావుకు బహుకరించారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ 2003లో ప్రజల వద్దకే ఉచిత వైద్యం కార్యక్రమాన్ని చేపట్టామని ముందుగా కసింకోట మండలంలో మూడు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు వైద్యానికి పెద్దపీట వేశాయన్నారు. పౌర్ణమి సంస్థ ద్వారా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడం తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని ఈ సందర్భంగా అన్నారు. పదవుల కోసం ఏనాడు ఎవరి నీ కోర లేదు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తల అభిమానమే తనకు పెద్ద పదవి అని అన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ) సబ్బవరపుగణేష్ కోట్ని రామకృష్ణ బిఎస్ఎమ్కె జోగి నాయుడు, మళ్ళ రామునాయుడు కర్రి సన్యాసినాయుడు, మల్ల భాస్కర్ రావు ,బొడ్డేడ మురళి ,బొడ్డేడ కాశీ, బుద్ధ సోమేశ్వరరావు, బుద్ద కాశీవిశ్వనాథం ఆదికోటి , జగన్ మల్ల శివన్నారాయణ గొంతిన శ్రీనివాసరావు పచ్చికూర రాము , రేబాక చిన్నారావు, దాడి రామారావు, అనకాపల్లి కసింకోట మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంధ బాలిబాలికల పాఠశాలలో ప్రవేశాలు

**విజయనగరం:** స్థానిక ఫూల్‌బాగ్ కాలనీలో ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో, 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 1-నుంచి 8వ తరగతిలో ప్రవేశాల కోసం అంధ బాల బాలికల ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.మహేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వయసు 6 నుంచి 14 సంవత్సరాల లోపు, కనీసం 40 శాతం అంధత్వం గల బాలబాలికలు ఈ పాఠశాలలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. సదరం వైద్య దృవీకరణ పత్రం సమర్పించాలని సూచించారు. సాధారణ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ దృష్టిలోపం ఉన్న బాల బాలికలు బదిలీ, వైద్య దృవీకరణ పత్రాలను సమర్పించి ప్రవేశం పొందవచ్చన్నారు. ప్రవేశం పొందినవారికి ప్రభుత్వం ఉచిత వసతి, పౌష్టికాహారం, ఆధునిక బ్రెయిలీ సామగ్రితో విద్య, కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర, తల్లికి వందనం, మనబడి-మన భవిష్యత్తు తదితర ప్రభుత్వ పథకాలు కూడా వర్తిస్తాయని తెలిపారు. పాఠశాలలో మొత్తం 31 ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే: విడదల రజని

ఆరోగ్యశ్రీ పథకంపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని వైసీపీ నేత, వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో జనవరి వరకు ఉన్న ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులన్నింటినీ చెల్లించామని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు పెట్టిన బకాయిలను కూడా తామే చెల్లించామని అన్నారు. జనవరి వరకు తాము చెల్లించిన బకాయిలు పోగా, ఆ తర్వాత ఉన్న బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వాని దేనని రజని స్పష్టం చేశారు.

ఆరోగ్యశ్రీపై చంద్రబాబు ప్రభుత్వ విధానం ఏంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. అప్పులు, బకాయిలు అని దుష్ప్రచారం చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం నుంచి వైదొలగుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.

కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని చెబుతుండడం చూస్తుంటే ఆ అనుమానాలకు బలం చేకూరుతోందని రజని పేర్కొన్నారు. చంద్రబాబు మనసులో ఉన్న మాటనే మంత్రులు చెబుతున్నారా అనే సందేహాలు కలుగుతున్నాయని వ్యాఖ్యానించారు.

సాకులు చెబుతూ ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడుస్తున్నారని, ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై రజని ధ్వజమెత్తారు. పేదవాళ్ల కోసమే జగన్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచారని తెలిపారు.

# ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎస్. సేధు మాధవన్ తెలిపారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసి దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవంను ఆగష్టు 9న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా ఆదివాసీ దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు అద్దంపట్టే విధంగా వేడుకలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కళాకృతులు, నృత్యాలు, వంటకాలు, పంటలు ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ శాఖలు ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తాగు నీరు, పారిశుధ్యం నిర్వహణను సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమగు మందులు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఆదివాసీ దినోత్సవం నిర్వహణకు ఏర్పాటుచేసిన కమిటీలు వారికి అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ మురళీధర్, ఎఎఓ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ పార్వతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ విద్యార్థులకు చెట్టు నీడ ఆధారం!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సభ స్టేషన్ వద్ద కాలేజీ, పాఠశాల విద్యార్థులకు బస్ షెల్టర్ లేక చెట్టు నీడ ఆధారంగా గంటల కొలది బస్సు కొరకు నిల్చుని ఎదురు చూడవలసి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ బస్సు షెల్టర్ ఉండేదని వర్షం వచ్చిన ప్రయాణికులు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తల దాచుకుండేవారనీ రోడ్డు వైన్డింగ్ కారణంగా బస్ షెల్టర్ తొలగించారని మరల నిర్మించలేదని ప్రయాణికులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు, ఫార్మా పరిశ్రమ యాజమాన్యం విద్యార్థుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు షెల్టర్ నిర్మించాలని ఇక్కడ ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# డైట్ లో కల్టివేటింగ్ స్టార్టప్ సక్సెస్ స్టోరీస్ పై అవగాహన సదస్సు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో "ఇన్నోవేషన్ ఇంక్యుబేటర్: కల్టివేటింగ్ స్టార్టప్ సక్సెస్ స్టోరీస్" పేరుతో దాడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్)లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం విజయ వంతంగా నిర్వహించబడింది. విజయవంతమైన ప్రారంభ ప్రయాణాలను ప్రదర్శించడం మరియు ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత ప్రపంచం గురించి అంతర్దృష్టులను అందించడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువ నిపుణులను ప్రేరేపించడం మరియు సాధికారత కల్పించడం ఈ ఈవెంట్ లక్ష్యం.వర్ధమాన ఇంజనీర్నుండివిజయవంతమైన స్టార్టప్ స్థాపకుడి వరకు విశేషమైన ప్రయాణం పై తన ఉపన్యాసాన్ని పంచుకున్న ఐఐసీ అంబాస్డర్ అయిన ఎం ఆర్ వి ఎస్ జి గుప్తా కీలకోపన్యాసం చేశారు. అతని ప్రసంగం ప్రేక్షకులతో ప్రతిధ్వనించింది, సవాళ్లు, అవకాశాలు మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని నిర్వచించే ఆవిష్కరణలను హైలైట్ చేసింది.ఈవెంట్ లో ప్రముఖ స్టార్టప్ ఇన్సిట్యూట్ నుండి వర్ధమాన వ్యవస్థాపకులు వారి వినూత్న ప్రాజెక్టులు మరియు వ్యాపార ఆలోచనలను ప్రదర్శించారు. ఈ విభాగం విద్యార్థులకు పరిశ్రమ నిపుణులకు మరియు సంభావ్య పెట్టుబడిదారుల నుండి విలువైన అభిప్రాయాన్ని పొందేందుకు ఒక వేదికను అందించింది, ఆవిష్కరణకు మరియు వృద్ధికి సహాయక పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

"ఇన్నోవేషన్ ఇంక్యుబేటర్: కల్టివేటింగ్ స్టార్టప్ సక్సెస్ స్టోరీస్" కార్యక్రమంలో ఆధునిక సాంకేతికత కలిగిన వ్యవసాయ పరికరాలు, వాటి ప్రస్తుత ఉపయోగం మరియు వివరణతో ముగిసింది, ఈ కార్యక్రమం లో హాజరైన విద్యార్థులు వారి ఆలోచనలను పంచుకోవడానికి మరియు సంభావ్య సహకారాలను అన్వేషించడానికి ఆలోచన విధానాన్ని ఏర్పరుచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో వీలు కల్పిస్తుంది, అలాగే ఇంజనీరింగ్ మరియు వ్యవస్థాపకత యొక్క భవిష్యత్తును రూపొందించడంలో ఇటువంటి కార్యక్రమాల యొక్క ప్రాముఖ్యతను వివరంగా తెలిపింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్ వైకుంఠ రావు , సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి భార్గవి , ఆర్ అండ్ డి కన్వీనర్ డాక్టర్. ఏ నళిని కుమారి , ఐఐసీ కన్వీనర్ డాక్టర్ రమణ కుమార్ జోగ , ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ వివి ప్రసన్నకుమార్ మరియు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు, నోడల్ ఏజెన్సీలకు సకాలంలో సరకులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. కలెక్టరేట్ వీసీ హాలులో ఈ మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో బుధవారం ఉదయం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు, వసతి గృహాలకు, మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి పాఠశాలలకు సరఫరా అవుతున్న సరకుల గురించి, ఎండీయూ వాహనాల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న సరకుల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా అవసరాలకు, ఇతర ఏజెన్సీ నిర్వాహకులకు నాణ్యమైన సరకులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ సరకులు తప్పుదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా శాఖల పరిధిలో ఉండే సమస్యలను అధికారులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు.

డీఎస్వో సూర్యప్రకాశరావు, డీఎం సివిల్ సప్లైస్ రాజేశ్వరి, ఐసీడీఎస్ పీడీ జయదేవి, డీఈవో చంద్రకళ, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, హెచ్.ఎం.లు, వివిధ ఏజెన్సీల నిర్వాహకులు, సీడీపీవోలు, అంగన్వాడీ నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## हिम्मत है तो विधानसभा में आकर चर्चा करें!

### जगन को दी चुनौती



मंत्रि पार्थसारथी

अमरावती : मंत्री कोसुलू पार्थसारथी चेतावनी दी है कि झूठ फैलाने वाली पत्रिकाओं के खिलाफ कार्रवाई की जाएगी। उन्होंने जगन को विधानसभा में आकर इस विषय पर चर्चा करने की चुनौती दी है। उन्होंने कहा कि 1 अगस्त को लाभार्थियों के घर पर ही पेंशन उपलब्ध कराई जाएगी। उन्होंने विचार व्यक्त किया कि आरोग्य श्री योजना पर गलत प्रचार उचित नहीं है। आपत्ति जताई गई कि पिछली सरकार की अक्षमता के कारण राज्य कर्ज में डूब गया है। उन्होंने याद दिलाया कि कई अस्पतालों ने बिल भुगतान नहीं करने के कारण आरोग्य की योजना को बंद कर दिया है! उन्होंने कहा कि जगन का शासन गरीबों को चिकित्सा देखभाल तक पहुंच से वंचित करने वाला था। उन्होंने कहा कि गठबंधन पर जनता का विश्वास बरकरार है। मुख्यमंत्री चंद्रबाबू नायडू, उपमुख्यमंत्री पवन कल्याण और प्रधानमंत्री नरेंद्र मोदी इस राज्य के विकास और सार्वजनिक स्वास्थ्य के लिए वचनबद्ध हैं।

# सरदार ऊधम सिंह

ऊधम सिंह का जन्म 26 दिसम्बर 1899 को पंजाब के संगरूर जिले के सुनाम गांव में हुआ था। बचपन में उनका नाम शेर सिंह रखा गया था। छोटी उम्र में ही माता–पिता का साया उठ जाने से उन्हें और उनके बड़े भाई मुक्ता. सिंह को अमृतसर के खालसा अनाथालय में शरण लेनी पड़ी। यहीं उन्हें उधम सिंह नाम मिला और उनके भाई को साधु सिंह। 1917 में साधु सिंह भी चल बसे। इन मुश्किलों ने उधम सिंह को दुखी तो किया, लेकिन उनकी हिम्मत और संघर्ष करने की ताकत भी बढ़ाई।

13 अप्रैल, 1919 में जब जालियांवाला बाग कांड हुआ तो ऊधम सिंह वहीं मौजूद थे। उन्होंने अपनी आँखों से डायर की करतूत देखी। वे गवाह थे उन हजारों भारतीयों की हत्या के, जो जनरल डायर के आदेश पर गोलियों के शिकार हुए थे। यहीं पर ऊधम सिंह ने जलियांवाला बाग की मिट्टी हाथ में लेकर जनरल डायर और तत्कालीन पंजाब के गवर्नर माइकल ओड्वायर को सबक सिखाने की प्रतिज्ञा ली। इसके बाद वो क्रांतिकारियों के साथ शामिल हो गये।

1924 में उधम सिंह गदर पार्टी से जुड़ गए। अमेरिका और कनाडा में रह रहे भारतीयों ने 1913 में इस पार्टी को भारत में क्रांति भड़काने के लिए बनाया था. क्रांति के लिए पैसा जुटाने के मकसद से उधम सिंह ने दक्षिण अफ्रीका, जिम्बाब्वे, ब्राजील और अमेरिका की यात्रा भी की।

भगत सिंह के कहने के बाद वे 1927 में भारत लौट आए। अपने साथ वे 25 साथी, कई रिवॉल्वर और गोला–बारूद भी लाए थे। जल्द ही अवैध हथियार और गदर पार्टी के प्रतिबंधित अखबार गदर की गूंज रखने के लिए उन्हें गिरफ्तार कर लिया गया। उन पर मुकदमा चला और उन्हें पांच साल जेल की सजा हुई।

जेल से छूटने के बाद भी पंजाब पुलिस उधम सिंह की कड़ी निगरानी कर रही थी। इसी दौरान वे कश्मीर गए और गायब हो गए। बाद में पता चला कि वे जर्मनी पहुंच चुके हैं। बाद में उधम सिंह लंदन जा पहुंचे। यहां उन्होंने ड्वॉयर की हत्या का बदला लेने की योजना को अंतिम रूप देना शुरू किया। उन्होंने किराए पर एक घर लिया। इधर–उधर घूमने के लिए उधम सिंह ने एक कार भी खरीदी। कुछ समय बाद उन्होंने छह गोलियों वाला एक रिवॉल्वर भी हासिल कर लिया। अब उन्हें सही मौके का इंतजार था। इसी दौरान उन्हें 13 मार्च, 1940 की बैठक और उसमें माइकल ओ ड्वायर के आने की जानकारी हुई। वे वक्त से पहले ही कैक्सटन हाल पहुँच गये और उचित स्थान पर बैठ गये। उन्होंने अपनी रिवॉल्वर एक मोटी किताब में छिपा रखी थी। बैठक के बाद दीवार के पीछे से मोर्चा संभालते हुए उन्होंने माइकल ओ ड्वायर को निशाना बनाया। दो गोलियां ड्वायर को लगी जिससे उसकी



तुरंत मौत हो गयी। इसके साथ ही ऊधम सिंह ने अपनी प्रतिज्ञा पूरी की और दुनिया को संदेश दिया कि अत्याचारियों को भारतीय वीर कभी छोड़ा नहीं करते।

ऊधम सिंह ने वहाँ से भागने की कोशिश नहीं की और अरेस्ट हो गये। उन पर मुकदमा चला। कोर्ट में पेशी हुई। देश के बाहर फांसी पाने वाले उधम सिंह दूसरे क्रांतिकारी थे। उनसे पहले मदन लाल ढींगरा को कर्जन वाइली की हत्या के लिए साल 1909 में फांसी दी गई थी।

संयोग देखिए कि 31 जुलाई को ही उधम सिंह को फांसी हुई थी और 1974 में इसी तारीख को ब्रिटेन ने इस क्रांतिकारी के अवशेष भारत को सौंपे। उधम सिंह की अस्थियां सम्मान सहित उनके गांव लाई गईं जहां आज उनकी समाधि बनी हुई है।

## अवैध जमीन पर कब्जा कर बना लिया रास्ता – लगा दिया गेट

लखनऊ : मोहन लाल गंज तहसील के अन्तर्गत मऊ में मिनी स्टेडियम के निकट निजी प्लाटिंग का अवैध कब्जा राजस्व टीम की जांच के बाद हटाया गया अविरल ग्रुप / लखनऊ ग्रीन सिटी के अमित सिंह ने मऊ की सुरक्षित सेणी भूमि गाटा संख्या 1587 पर अवैध कब्जा कर रास्ता बना कर गेट लगा लिया था, शिकायत पर जांच करने पहुंची टीम ने अवैध कब्जा हटवाया दिया उपजिलाधिकारी ब्रजेश कुमार वर्मा के निर्देश पर नायब तहसीलदार भानू त्रिपाठी लेखपाल सुशील गुप्ता व सतेन्द्र कुमार लेखपाल जांच करने पहुचे थे। कुछ दिन पहले ही मऊ की बेशकीमती सरकारी जमीन भूमि पर निजी प्लाटिंग कम्पनी कलश इन्फ्राटेक प्राइवेट लिमिटेड द्वारा बनाये गये अवैध रास्ते को भी ध्वस्त किया गया था।



## वीवीवी स्कूल के शिक्षकों ने पूर्व सांसद जीवीएल को धन्यवाद दिया



उक्कुनगरम : विशाखा विमला विद्यालय के शिक्षक पूर्व भाजपा सांसद जीवीएल नरसिम्हा राव का अभिनंदन एवं धन्यवाद किया गया। इस जिले के संयोजक करणरेड्डी नरसिंगाराव ने कहा कि एक महीने पहले वीवीवी स्कूल प्रबंधन ने शिक्षकों को बिना कोई सूचना दिए स्कूल में प्रवेश करने से रोक दिया था। उनका मुद्दा पूर्व बीजेपी सांसद जीवीएल और तेलुगु देशम के प्रदेश अध्यक्ष और गजुवाका विधायक पल्ला ने उठाया था। श्रीनिवास राव ने गार्ला का ध्यान खींचा और उसे आने के लिए कहा। उन्होंने कहा कि उन्होंने उक्कु सिआंडी अतुल भट्ट की पहल की और लिखित रूप में एक पत्र लिखा। उन्होंने कहा कि आरआईएनएल शिक्षकों को अगले एक साल तक वेतन भत्ते देगा. उन्होंने कहा कि उक्कूनगर विशाखा विमला विद्यालय में कार्यरत शिक्षकों की समस्या का समाधान हो गया है. उन्होंने कहा कि विद्यालय में दो हजार गरीब छात्र–छात्राएं पढ़ते हैं। शिक्षकों ने इस अवसर पर गाजुवाका के लिए पूर्व सांसद विधायकों पल्ला श्रीनु, जीवीएल का आभार व्यक्त किया। उक्कुनगरम मंडल के अध्यक्ष नागेश्वर राव ने केएनआर को उनकी मदद के लिए धन्यवाद दिया।

## अन्ना कैंटीनों के निर्माण कार्यों का निरीक्षण करने पहुंचे जीवीएमसी के आयुक्त



विशाखापट्टनम : जीवीएमसी आयुक्त पी.संपत कुमार ने इंजीनियरिंग अधिकारियों को शहर में अन्ना कैंटीनों को जल्द से जल्द पूरा करने का आदेश दिया है। मंगलवार को उन्होंने जोन 3 के अंतर्गत रामा टॉकीज, आई हॉस्पिटल, एमवीपी रायथू बाजार और चिन्ना वाल्थर चट्टी हॉस्पिटल के पास "अन्ना कैंटीन" के कार्यों का निरीक्षण किया।

इस अवसर पर बोलते हुए, जीवीएमसी आयुक्त ने इंजीनियरिंग अधिकारियों को अन्ना कैंटीन के निर्माण कार्य को तीन दिनों के भीतर पूरा करने का निर्देश दिया, जिसे राज्य सरकार ने महत्वाकांक्षी रूप से शुरू किया है। संबंधित अधिकारियों को अन्ना कैंटीन में बिजली की सुविधा, पेयजल, शौचालय एवं अन्य बुनियादी सुविधाएं उपलब्ध कराने, लोगों को बिना किसी परेशानी के भोजन करने के लिए टेबल लगाने, परिसर में आकर्षक पौधे लगाकर अन्ना कैंटीन को लोगों के लिए सुलभ बनाने का निर्देश दिया गया।

## क्रिकेट प्रेमियों के लिए अच्छी खबर

विशाखापट्टनम : शहर के क्रिकेट प्रेमियों के लिए अच्छी खबर है। आईपीएल की तरह केआर एसोसिएशन विशाखापट्टनम के लोगों का मनोरंजन करेगा। खेल मंत्री राम प्रसाद रेड्डी और टीएनएसएफ के प्रदेश अध्यक्ष एमवी प्रणव गोपाल ने मंगलवार को इस मेगा इवेंट के संबंध में पोस्टर का अनावरण किया। इस मौके पर आयोजक अधिवक्ता एम राजा समेत अन्य लोग शामिल हुए।

## चंद्रबाबू ने आदिवासी महिला एवं बाल कल्याण विभाग के समीक्षा की

अमरावती : आंध्र प्रदेश के मुख्यमंत्री चंद्र बाबू ने आदिवासी और महिला एवं बाल कल्याण विभागों की समीक्षा की। उन्होंने आदिवासियों की स्थिति और उनके विकास के लिए किया जा रहे उपायों की जानकारी ली। उन्होंने मन्यम जिला में बेहतर सुविधा के निर्माण और आदिवासी छात्रावासों सिटी के बारे में जानकारी ली। मंत्री जी संध्या रानी और वरिष्ठ अधिकारी उपस्थित थे! वहीं दूसरी ओर मुख्यमंत्री गंज के मुद्दे पर चर्चा कर रहे हैं।

## क्यूआर कोड वाले रेलवे टिकट




डिजिटल इंडिया के तहत रेलवे विभाग ने यात्रियों को खुशखबरी दी है। इसमें कहा गया है कि क्यूआर कोड का इस्तेमाल नियमित टिकटों के भुगतान के लिए किया जा सकता है। इससे टिकट काउंटर पर नकदी गिनने में कर्मचारी का लगने वाला समय भी बच जाता है। डिजिटल पेमेंट से लोगों को कम समय में टिकट मिल जाता है। देश के कई रेलवे स्टेशनों पर यह सेवा शुरू हो चुकी है।

## जीवीएमसी स्तर के सामुदायिक चुनावों के लिए 20 नामांकन

कमिश्नर पी. संपत कुमार



विशाखापत्तनम : जीवीएमसी आयुक्त पी.संपत कुमार ने एक प्रेस विज्ञप्ति के माध्यम से कहा कि महा विशाखापट्टनम नगर निगम स्तरीय परिषद चुनाव के लिए 20 उम्मीदवारों ने अपना नामांकन दाखिल किया है। मंगलवार को उन्होंने परिषद चुनाव के लिए नामांकन दाखिल करन. `वाले उम्मीदवारों की सूची की घोषणा की। अक्करमानि रोहिणी, रेयी वेंकटरमण, इमरान मोहम्मद, जे.बिपिन कुमार जैन, मुरु वाणी, सारागडम राजशेखर, बोम्मिडि रमाणा, नोली नुकरत्नम, गल्ला पोलिपल्ली, पिल्ला मंगम्मा, बल्ला श्रीनिवास राव, गोलागनी वीरा राव और विल्लुरी भास्कर राव, पीसीनी वरहा लक्ष्मीनरसिम को नामांकित किया गया था। हैम, सादी पद् मावती (पद्मा रेड्डी), नक्केला लक्ष्मी, थोटा पद्मावती, करजाडा वेंकट नागा शशिकला और पल्ला अप्पलाकोंडा सदस्य हैं। उन्होंने कहा कि नामांकन दाखिल करने वाले उम्मीदवारों की सूची सूचना के लिए जीवीएमसी मुख्य कार्यालय में नोटिस बोर्ड पर प्रदर्शित की जाएगी।

उन्होंने कहा कि नामांकन की जांच इस महीने की 31 तारीख को सुबह 11 बजे होगी। उन्होंने कहा कि नामांकन वापस लेने की समय सीमा 3 अगस्त को दोपहर 3 बजे पूरी हो जाएगी और परिणाम उसी दिन घोषित किए जाएंगे क्योंकि लेवल सोसायटी के चुनाव 7 अगस्त को होंगे।


# मुंशी प्रेमचंद

मुंशी प्रेमचंद का जन्म 31 जुलाई, 1880 को उत्तर प्रदेश के जिला वाराणसी के गाँव लमही में हुआ था. उनका असली नाम धनपत राय श्रीवास्तव था। उनकी शिक्षा का आरंभ उर्दू, फारसी पढ़ने से हुआ और रोजगार का पढ़ाने से. 1898 में मैट्रिक की परीक्षा के पास करने के बाद वह एक स्थानिक पाठशाला में अध्यापक नियुक्त हो गये। 1910 में वह इंटर और 1919 में बी. ए. के पास करने के बाद स्कूलों के डिप्टी सब–इंस्पेक्टर नियुक्त हुए।

हिन्दी और उर्दू के सर्वाधिक लोक. प्रिय उपन्यासकार, कहानीकार एवं विचारक थे। उन्होंने सेवासदन, प्रेमाश्रम, रंगभूमि, निर्मला, गबन, कर्मभूमि, गोदान आदि लगभग डेढ़ दर्जन उपन्यास तथा कफन, पूस की रात, पंच परमेश्वर, बड़े घर की बेटी, बूढ़ी काकी, दो बैलों की कथा आदि तीन सौ से अधिक कहानियाँ लिखीं। उनमें से अधिकांश हिंदी तथा उर्दू दोनों भाषाओं में प्रकाशित हुईं।

उन्होंने अपने दौर की सभी प्रमुख उर्दू और हिन्दी पत्रिकाओं जमाना, सरस्वती, माधुरी, मर्यादा, चाँद, सुधा आदि में लिखा। उन्होंने हिंदी समाचार पत्र **जागरण** तथा साहित्यिक पत्रिका **हंस** का संपादन और प्रकाशन भी किया। इसके लिए उन्होंने सरस्वती प्रेस खरीदा जो बाद में घाटे में रहा और बंद करना पड़ा।

प्रेमचंद फिल्मों की पटकथा लिखने मुंबई आए और लगभग तीन वर्ष तक रहे। जीवन के अंतिम दिनों तक वे साहित्य सृजन में लगे रहे। महाजनी सभ्यता उनका अंतिम निबंध, साहित्य का उद्देश्य अंतिम व्याख्यान, कफन अंतिम कहानी, गोदान अंतिम पूर्ण उपन्यास तथा मंगलसूत्र अंतिम अपूर्ण



उपन्यास माना जाता है।

1906 से 1936 के बीच लिखा गया प्रेमचंद का साहित्य इन तीस वर्षों का सामाजिक सांस्कृतिक दस्तावेज है। इसमें उस दौर के समा. जसुधार आंदोलनों, स्वाधीनता संग्राम तथा प्रगतिवादी आंदोलनों के सामाजिक प्रभावों का स्पष्ट चित्रण है। उनमें दहेज, अनमेल विवाह, पराधीनता, लगान, छूआछूत, जाति भेद, विधवा विवाह, आधुनिकता, स्त्री–पुरुष समानता, आदि उस दौर की सभी प्रमुख समस्याओं का चित्रण मिलता है। आदर्शोन्मुख यथार्थवाद उनके साहित्य की मुख्य विशेषता है। हिन्दी कहानी तथा उपन्यास के क्षेत्र में 1918 से 1936 तक के कालखंड को 'प्रेमचंद युग' कहा जाता है।

# పరవాడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరవాడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి, సిబ్బందితో ఫిర్యాదు దారుల సమస్యల తెలుసుకొని పరిష్కార దిశగా వారికి సహకరించాలన్నారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు.పారిశ్రామిక ప్రాంతంలో జరిగే ప్రమాదాలు తదితర విపత్తులు ఏర్పడినప్పుడు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. లంకెలపాలెం జంక్షన్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో పోలీసులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నేషనల్ హైవే లో వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు.జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ,పరవాడ ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, ఎస్సై మల్లేశ్వరరావు మరియు సిబ్బంది హాజరు గా ఉన్నారు.

# పార్లమెంటులో రైల్వే బడ్జెట్ చర్చ



దేశంలోని మొత్తం పండ్ల ఉత్పత్తిలో 12% వాటాతో రెండవ అతిపెద్ద పండ్ల ఉత్పత్తి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ మామిడి, అరటి, సిట్రస్, బొప్పాయి, జామ మరియు సపోట రకాలకు ఆంధ్రా ప్రసిద్ధి చెందిన విషయాన్నీ గౌరవ సభ దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ విజయనగరంలో కిసాన్ రైలు సేవలు అందించేందుకు ఒక ప్రధాన లోడింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది రైల్వే మంత్రిత్వ శాఖ చూపిన అభినందనీయమైన చొరవ అయినప్పటికీ, లోడింగ్/అన్‌లోడింగ్ స్టేషన్‌లలో రైల్వే కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు కల్పించలేదని కావున విజయనగరం, అనంతపురం, గుంటూరు, కర్నూలు మరియు చిత్తూరులలో ఇంకా ప్రధాన స్టేషన్లలో కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల కల్పనకు మరింత వనరుల కేటాయింపు అవసరమని కోరారు.

విశాఖపట్నం కేంద్రంగా "సౌత్ కోస్ట్ రైల్వే జోన్"ని ప్రకటించి సుమారు పదేళ్లు గడిచాయని విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంతో కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదించిన తర్వాత విశాఖపట్నంలో స్పెషల్ డ్యూటీ అధికారిని నియమించి కొత్త జోన్ ఏర్పాటుకు ప్రణాళిక మరియు సన్నాహక పనులను చేపట్టాలని ఆదేశించారు. అప్పటి నుంచి ఎలాంటి కదలిక లేకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పార్లమెంటు ఆమోదించి ఎనిమిదేళ్లకు పైగా గడిచినందున విశాఖపట్నం కేంద్రంగా "సౌత్ కోస్ట్ రైల్వే జోన్" ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయని, ప్రస్తుతం రైల్వే రిక్రూట్మెంట్ పరీక్షలకు తెలంగాణ రాష్ట్రంలోని సికిందరాబాద్ వెళ్ళాల్సి వస్తుందని రాష్ట్రంలోని రైల్వే ఉద్యోగావకాశాల కోసం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ జోన్‌ను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

మారుమూల ప్రాంతాలలో పేద ప్రజలు ఆధారపడే ఏకైక రవాణా మార్గం రైల్వే, కోవిడ్ సమయంలో చాలా రైల్వే స్టాపేజ్‌లు తీసివేయబడ్డాయి మరియు ఇప్పుడు నిర్వహణ లాభదాయకతను పేర్కొంటూ చాలా స్టాప్‌లు పునరుద్ధరించబడలేదని ఈ విషయంలో, లాభదాయకతతో పాటు సామాజిక బాధ్యతతో గుర్తించి కోవిడ్ కి ముందు సమయాల్లో ఉన్న రైల్వే స్టాప్‌లను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చాలా రైళ్లలో జనరల్ కంపార్ట్‌మెంట్లలో పరిస్థితులు పూర్తిగా దయనీయంగా ఉన్నాయని మెరుగుపరచాల్సిన అవసరాన్ని గుర్తించి సాంకేతిక అంశాలను బట్టి రెండు లేక ఒక అదనపు కంపార్ట్‌మెంట్ జనరల్ కంపార్ట్మెంట్ జోడించడం వంటి చిన్న మార్పును ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది.

సీనియర్ సిటిజన్లు మరియు అక్రెడిటేడ్ జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీలను పునరుద్ధరిస్తూ పొడిగించాలని గౌరవ మంత్రిని కోరడం జరిగింది.

రేణిగుంట రైల్వే స్టేషన్ అప్‌గ్రేడేషన్ చేసేందుకు 200 కోట్లతో డీపీఆర్ డిజైన్ చేయబడిందని అది ఆమోదం పొంది మంజూరు చేయాల్సి ఉందని గుర్తు చేస్తూ రేణిగుంట రైల్వే స్టేషన్ అభివృద్ధిని త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగింది.

ఇప్పటికే మంజూరైన కడప బెంగుళూరు లైన్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరడం జరిగింది.

శ్రీకాళహస్తి, తిరుపతి రైల్వేస్టేషన్ల అభివృద్ధిని వేగవంతం చేస్తూ అమృత్ భారత్ పథకం కింద కలికిరి స్టేషన్ అభివృద్ధి కూడా చేపట్టాలని కోరడం జరిగింది.

రేణిగుంట-గూడూరు మధ్య 3వ లైన్‌ను కూడా త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగింది.

తిరుపతి నుండి మైసూరు వరకు వందేభారత్ రైలు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది.

తిరుపతి నుండి షిర్డీకి ప్రతిరోజూ రైలు సర్వీసు ఉండాలనేది తిరుపతి ప్రజల నుండి ప్రత్యేక డిమాండ్ అని ప్రజల ఆకాంక్షను గుర్తించి తిరుపతి, షిర్డీ మధ్య ప్రతిరోజూ రైలు సర్వీసు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

ఆలయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ భక్తుల రద్దీని సులభతరం చేయడానికి ఆలయ పట్టణాలైన తిరుపతి-అయోధ్య మరియు వారణాసిని కలుపుతూ ప్రత్యేక రైలు సర్వీసును ప్రవేశ పెట్టవలసినదిగా కోరడమైనది.

నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ను అలాగే వెండోడు రైల్వే స్టేషన్లో కృష్ణా, పూరీ ఎక్స్‌ప్రెస్‌లను ఆపేందుకు అనుమతించవలసిందిగా కోరడమైనది.

నందలూరు లోకో షెడ్‌ను మెరుగుపరచడంతోపాటు రాజంపేట, కోడూరు, ఓబులవారిపల్లి మరియు నందలూరు స్టేషన్‌లలో కోవిడ్‌కు ముందు ఉన్న అన్ని రైలు స్టాపేజ్‌లను పునరుద్ధరించవలసినదిగా కోరడమైనది.

# వెంగళరాయసాగరం నీటిని విడుదల చేసిన మంత్రి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వెంగళరాయసాగరం జలాశయం నుండి పంటలకు రాష్ట్ర రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి నీటిని విడుదల చేశారు. జలవనరుల శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మక్కువ మండలంలో జలాశయం వద్ద బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో నీటి వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. ఖరీఫ్ పంటకు నీటిని అందించుటకు వివిధ జలాశయాల నుండి నీటిని విడుదల చేశామని ఆమె తెలిపారు. నీటి వనరులతో బంగారు భూములుగా చేయాలని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధి చెంది కుటుంబాల జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. రైతులు తమ భూముల్లో ఏ పంట వేయాలి, ఎటువంటి విత్తనాలు వినియోగించాలి, ఏ విధమైన ఎరువులు వాడాలి అని స్పష్టమైన అవగాహన ఉండాలని ఆమె చెప్పారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జైకా నిధులతో ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హెడ్ వర్క్స్ లో మట్టికట్ట, రక్షణ గోడ, జనరేటర్ రూమ్, గేట్ల మరమ్మతులు, ప్రధాన కాలువ తూములు మరమ్మతులు చేయడం జరిగిందని వివరించారు. కాలువల్లో 38.545 కి.మీ. లైనింగ్ పనులకు దాదాపు 9 కి.మీ. లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దీని వలన అనవసర లీకులు లేకుండా వృధా నీటిని అరికట్టి చివర భూములకు నీరు సమృద్ధిగా అందించుటకు అవకాశం ఉంటుందని చెప్పారు.వెంగళరాయసాగరం ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సిలు కాగా 24700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతోంది. జలాశయం క్రింద మక్కువ మండలంలో 14798 ఎకరాలు, బొబ్బిలి మండలంలో 6178 ఎకరాలు, సీతానగరం మండలంలో 3724 ఎకరాలు సాగు అవుతుంది. కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కు నీటితో 16150 ఎకరాలకు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కు నీటితో 8550 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం జలాశయంలో 1.25 టి.యం.సిల నీరు ఉంది. నీరును ఆయకట్టుదారులు పొదుపుగా వాడుకోవడం వలన ఖరీఫ్ కు నీరు సమృద్ధిగా సరిపోతుంది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, పార్వతీపురం శాసన సభ్యులు వరుసగా ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబి నాయన), బోనెల విజయ చంద్ర, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు వై రాజరాజేశ్వరి, కార్యనిర్వాహక ఇంజనీరు ఆర్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మాధవధార పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగష్టు 2వ తేది అనగా శుక్రవారం నాడు ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి తేన్నేటి నగర్ ఫీడర్ మరియు 11కేవీ కళింగ నగర్ ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శు క్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో కనకదుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార,గాయత్రి విద్యా మందిర్ రోడ్, జనతా గ్యారేజ్ జంక్షన్,గ్యాస్ గోడౌన్ జంక్షన్ మరియు తెన్నేటి నగర్,మాధవస్వామి ఆలయ రోడ్డు, గడ్డప ఎంక్లేవే,కళింగ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికకు మోగిన నగారా

- తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్
- స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- యంత్రాంగం సిద్దంగా ఉండాలని ఆదేశాలు
- ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష


**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచే ఉమ్మడి విశాఖ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, ప్రవర్తన నియమావళి తదితర అంశాలపై జిల్లా అధికారులకు వివరించారు.

**ఆగస్టు 6 నుంచి నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆగస్టు 6 వ తేదీన నోటిఫికేషన్ వెలువడుతుందని , ఆగస్టు 13వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన అన్నారు. 14 వ తేదీన స్క్రూటినీ , 16 న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరుగునని వివరించారు. ఆగస్టు 30 వ తేదీన ఉదయం 8 గం. నుండి సాయంత్రం 4 గం. వరకు పోలింగ్ ఉంటుందని, సెప్టెంబర్3 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు.

**ఎంసిసి కోడ్ నిబంధనలు తక్షణం అమలుకు చర్యలు**

కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని చెప్పారు. బస్సులపై, బస్ స్టేషన్లలో, పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న అనధికార రాజకీయ పరమైన ప్రకటనలు, ఇతర చిత్రాలను తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లలో ఉన్న రాజకీయ పరమైన ఫోటోలను కూడా తొలగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో జివిఎంసి, గ్రామీణ స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి ఎంసిసి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, వాహనాలు వినియోగం, ఎన్నికల వ్యయం, ప్రొటోకాల్ కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ ఒక్క అధికారి జిల్లాలో గాని ఇతర జిల్లాల్లో గాని రాజకీయ నాయకులకు సంబంధించిన ఎటువంటి సమావేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ హాజరు కాకూడదని అన్నారు. స్థానిక సంస్థల సభ్యులు ఎటువంటి రాజకీయ సమావేశాలు నిర్వహించకూడదని అత్యవసర సమావేశాలకు మాత్రం జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతితో నిర్వహణ చేయవచ్చునని కలెక్టర్ పేర్కన్నారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని ఓటర్లను ప్రభావితం చేసే విధాన ప్రకటనలు, కార్యక్రమాలు ఎన్నికలు పూర్తయ్యే వరకు చేయరాదని తెలిపారు.మంత్రులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత ప్రయాణాలకి సైరన్ కలిగిన ప్రభుత్వ వాహనాలను , పైలెట్ వాహనాలను గాని వినియోగించకూడదని అన్నారు.



**ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి**

ఎన్నికల ప్రకటనల కోసం అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరి అని అన్నారు. ప్రకటన ధృవీకరణ , ప్రచార వ్యయ పర్యవేక్షణ, టెలివిజన్ ఛానెల్‌లు / కేబుల్ నెట్‌వర్క్, ప్రైవేట్ ఎఫ్.ఎం ఛానెల్‌లు, సినిమా హాల్స్, పబ్లిక్ ప్లేస్‌లో ఆడియో-విజువల్ డిస్‌ప్లేలతో సహా, ఫోన్‌లో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బల్క్ SMS\T/వాయిస్ మెసేజ్‌లు మరియు సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా యొక్క ఇతర మోడ్‌లకు వర్తించే చట్టపరమైన నిబంధనలు కూడా జిల్లా మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ అనుమతితో మాత్రమే నిర్వహించాలన్నారు.

**సామాజిక పెన్షన్లు పంపిణీ అధికారులు మాత్రమే చేయాలి**

ప్రభుత్వ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తిస్థాయిలో అధికారులు సమక్షంలో మాత్రమే జరగాలని , రాజకీయ నాయకులు ఇతర స్థానిక సంస్థల సభ్యులు ప్రమేయం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టత నిచ్చారు.

ప్రతి మండలంలో వీడియోగ్రఫీ టీములు ఏర్పాటు చేయాలని, అనధికార డబ్బు , మద్యం తరలింపు పూర్తిస్థాయిలో అరికట్టాలని అధికారులు ఆదేశించారు. అధికారులందరూ ఎన్నికల నియమావళి నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

ఈ వెబెక్స్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్,. జీవీఎంసీ, రెవెన్యూ, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడానికి అందరూ కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా యూనివర్సిటీలో "చైల్డ్ లేబర్ ఎరాడికేషన్ ఇన్ ఇండియా, ఎ వే ఫార్వర్డ్" అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి. ఎం. న్యాయ కళాశాల విద్యార్థి చెన్నా ప్రణాళిక ప్రసంగించారు. బాల కార్మిక వ్యవస్థ వలన బాలలు ఎంతో హీనమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను రూపునాపకపోతే రాబోయే కాలంలో భారతదేశ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ వ్యవస్థను రూపుమాపాలంటే అందరూ సమిష్టిగా కృషి చేసి బాలల భవితకు బంగారు బాటలు వెయ్యాలన్నారు. పేదరికం, నిరక్షరాస్యత ఇంకా మరెన్నో సమాజ రుగ్మతలు దేశంలోని బాలలను పట్టి పీడిస్తోంది అని ప్రణాళిక పేర్కొన్నారు. సెమినార్ అనంతరం విద్యార్థులకు ఆచార్య షారోను రాజు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.